Registered No. 1118

వివిధపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 28-5-42 గురువారము MADRAS, THURSDAY MAY 28, 1942 ★ No. 58

ప్రకటన

ఏలూరు తాలూకా పోతునూరు గ్రామకాపురస్తులు వీరమాచనేని వెంకట సూర్యప్రకాశరావు యిందు మూలముగా అందరికీ తెలియచేయునది ఏమనగా, ఏలూరు తాలూకా సానిగూడెం గ్రామకాపురస్తులు దేవినేని సత్యనారాయణ, ఆయన భార్యా పుష్పావతమ్మ, దేవినేని రామచంద్రరావు, దేవినేని వెంకటరాఘవయ్య దెందులూరు గ్రామకాపురస్తులు వెంటపర్తి సూర్యనారాయణగారు నన్ను సానిగూడెంగ్రామములో దేవినేని పుష్పావతమ్మగారి యింటిలోపల గదిలో Confine చేసి, కొట్టి చంపెదమని భయపెట్టి నా పితార్జితము బాపతున్నూ నేటివరకూ నాస్వాధీనమాక్కభుక్తములలో ఉన్నటువంటిన్నీ ఈ దిగువ షెడ్యూలులో సంహరించిన నాతాలూకు స్థిరాస్తిని బలవంతముగా నాచేత దేవినేని సత్యనారాయణ ప్రభృతి అయిన శేషమ్మ మైనరు అయి నందున గార్డియన్‌తల్లి దేవినేని పుష్పావతమ్మపేర 20-4-1942 సం॥ తేదీని గిఫ్టు డీడు వ్రాయించుకొని రిజిస్టరీ చేయించుకొనియున్నారు. సదరు దస్తావేజు నేను బుద్ధిపూర్వకముగా వ్రాసినది కాదు. సదరు దస్తావేజు దాఖలాయావత్తు సంగతులు అబద్ధములు. సదరు దస్తావేజునుబట్టి దేవినేని పుష్పావతమ్మగారికిగాని, వీరిసమీప్తె అయిన శేషమ్మకుగాని యేవిధమైనహక్కులు కలుగవీరవు. సదరు దస్తావేజు Void అయియున్నది. సదరు దస్తావేజు దాఖలా ఆస్తియందు నాకు తప్ప తదితరులు ఎవరికీ ఏవిధమైన హక్కుభుక్తములు లేవు.

షెడ్యూలు

పశ్చిమగోదావరిజిల్లా యేలూరుతాలూకా ఛీమడోలు సబు డి॥ లో చేరిన పోతునూరు గ్రామంలోని జిరాయతీ డెల్టా పల్లం రివిజన్ సర్వే నెం. 115/8 రు, యు 4-56 శెంట్లు డిటో జిల్లా డిటో తాలూకా యేలూరు సబు డి॥ లో కొవ్వలి గ్రామంలోని జిరాయితీ డెల్టా పల్లం రివిజన్ సర్వే నెం 107/4 రు యు 4.99 శెంట్లు.

పోతునూరు 25-5-1942 } వీరమాచనేని వెంకట సూర్యప్రకాశరావు

బహిష్టు, గర్భము వీ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "శుభ ప్రవర్తిని", గవర్నమెంటు రిజిస్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజీ 0-8-0.

సంతాన నిరోధము "శర్మరి". గవర్నమెంటు రిజిస్టర్డు గర్భనిరోధకము. ఆరోగ్యకరము, చౌకైన సులభ సాధనము కలిగి నిశ్చయము. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0, పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta.
Phone South 308.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రులవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

సుప్రసిద్ధ
ఉన్మాద వైద్యాలయము
స్థాపితము: 1753 సం॥రం
పెనికేరు, ఆలమూరుపోస్టు, తూ॥గో॥జి॥
మేము ఎటువంటి పిచ్చివ్యాధులనైనను అతినైపుణ్యముగా స్వల్పకాలములో బాగుచేయుచున్నాము. కేట్లాగు ఉచితము. నెలరోజులకు మందు చార్జీ రు 8-0-0 లు పోస్టుఖర్చులు వేరు.
అంగర పాపాచార్యులు బ్రదర్సు
రంగాచార్యులు, రామానుజాచార్యులు.
గ్రామము:
కోట రామచంద్రపురం, కందులపాలెం, ఏలూరు.

శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
25-5-42 సోమవారం
మొదలు
రణజిత్ మూవీటోనువారి
టాకీ ఫిల్ము
పరదేశి
PARADESI
మిస్టర్ ప్రేమనాథు, మోతీలాలు, బి. బిల్లిమోరియా, మిస్ స్నేహప్రభ, దుర్గేశ వగైరా.

ప్రకటన

మా వద్ద రంగూను కమలములున్ను, చక్రసానయెఱుపు కమలములున్ను, సిద్ధముగా యున్నవి. ఉన్నటువంటి దళము ధర దినదినమునకు అధికమగుచుండుటవలన, కమలముల ధర హెచ్చైనది. గాన ఆర్డర్లు అన్నియు మాకు తక్షణ ఉత్తరములు వచ్చిన రోజున నుండు బజారు ధరల ప్రకారము సరుకులు V. P. మూలముగా పంపబడును.

ఎస్. జె. సుబ్రమణ్యంశెట్టి, నగలవర్తకులు తిరుచినాపల్లి.



సేవింగ్సు సర్టిఫికెట్లను కొనుడు.

విజయమునకు
ధర్మముగాను, అప్పుగాను
ధన మొసంగుడు.



5 అణాలలో చలనచిత్ర పురికార్డు

సినీ-"కోడక్" ఫిల్ముతో నీ ముద్దు బాలబాలికల చేష్టలను సజీవమైన చిత్రముల ద్వారా శాశ్వతరికార్డును చేయవచ్చును. 100 అడుగుల 16 యమ్. యమ్. ఫిల్ము ఎంతసేపు నడచునో అంతకాలము ఒక 25 అడుగుల సినీ-"కోడక్" ఎయిట్ ఫిల్ముతోటి పనిచేయును. ఇది రు 8-8-0 లు ఖరీదుగలిగి, ఒక్కొక్కటి సాధారణ న్యూస్‌రీల్ సీన్ అంతపాడవుగల స్నాప్‌లు సుమారు 20 లేక 30 తీయవచ్చును. ప్రారంభించి చూడండి. ఒకస్నాప్ వెల 5 అణాలు మాత్రమే "కోడాక్రోమ్" ఫిల్ముమీద సహజమైనరంగులో ఇదేప్రకారము తీసిన స్నాప్ సుమారు 8 అణాలు ఖరీదనును. ఈరోజులలో క్రొత్త సినీ-"కోడక్" కొనుటకు నీకు కష్టమనిపించవచ్చును; కాని నీదగ్గర ఒకటి ఉన్నయెడల నీభావినుఖమునకై ప్రస్తుతదినములను వినియోగించినవాడగుదువు.

సినీ-"కోడక్" ఎయిట్ ఫిల్ము
రోల్సులోను, మ్యాగజైన్ మాడల్‌లోను దొరకును.
పాన్‌క్రోమాటిక్ (రోల్సులోనే) మరియు సాధారణమైన నలుపు తెలుపు లోపలుల తీయుటకు, మూడు రెట్లు వేగముగల సుపర్-X "పాన్"న్ను, పగలు తీయుటకు "కోడక్రోమ్"న్ను, ఆర్టిఫిషల్ వెలుతురునకు కైస్ A యున్ను దొరకును.

16 యమ్. యమ్. సినీ-"కోడక్" ఫిలిం
రోల్సులోను, మ్యాగజైన్ మాడల్‌లోను మరియు మూడు రకముల కాసెట్‌లలోను లభించును.
సూపర్-X మరియు నలుపు తెలుపు లోపలులు తీయుటకు రెండింతలు వేగముగల సూపర్ XX యున్ను, పగలు తీయుటకు "కోడక్రోమ్"న్ను, ఆర్టిఫిషల్ వెలుతురునకు కైస్ A యున్ను దొరకును.

సింధూదేశములో ప్రొజెక్టింగ్ చేసి ఇంటనే చూపుటకు తెయారుగా చుంపుటకు అగు ఖర్చుతోనవా సినీ-"కోడక్" ఫిల్ములు అమ్మబడును.

కోడక్ లిమిటెడ్. (ఇంగ్లండువందు స్థాపితము) బొంబాయి-కలకత్తా-లాహోర్-మద్రాస్.

ఆర్బిట్రేటరు నియామకపు నోటీసు

1920 మద్రాసు టౌనుప్లానింగు ఆక్టు 7 క్రింద చేయబడిన రూల్సుయొక్క 52 వ రూలుప్రకారము యిందుమూలమున ప్రజలకు తెలియపరచున దేమనగా, 7-1-41 తేదీ భోర్టుసెంట్ జార్జిగెజెటునందు ప్రకటింపబడిన కాకినాడతాలూకా రామారావుపేట యెక్‌స్టెన్‌షన్ టౌన్‌ప్లానింగ్ స్కీమును 26-11-40 తేదీ జి. ఓ. నెం. 5562 పి. హెచ్. యందు గవర్నమెంటువారు మంజూరు చేసియున్నారు.

మంజూరు చేయబడిన స్కీములో కంపెన్‌సేషనుకు క్లెయిములుగాని, ప్లాటుల పునర్నిర్మాణముగాని లేక స్కీముకు సంబంధించిన కంట్రిబ్యూషనులో ఉత్తమవిధింపుగాని కాకినాడ ఆర్బిట్రేటరుగారియెదుట (హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ కలెక్టరు) దాఖలు చేసుకొనవలెను. వారు తమ పనులను 1-6-42 నుండి కాకినాడలో తమ ఆఫీసునందు (హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ కలెక్టరుగారి ఆఫీసు) ప్రారంభింతురు. స్కీముకు సంబంధించిన యెట్టి ఉత్తరప్రత్యుత్తరములుగాని ఆర్బిట్రేటరు చిరునామాకు పంపవలెను.

కాకినాడ 24-4-42 }

(సం.) మహమ్మద్ యిస్మాయిల్,
ఆర్బిట్రేటరు, హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ కలెక్టరు.

స్కీములో చేర్చబడిన టౌను సర్వే నెంబరుల వివరములు

వార్డు నెం. I. బ్లాకు నెం. 10.	టి. యస్. నెం.	విస్తీర్ణము ఎ.	చె.	అ.	భూమందు	వివరణము
	203/భాగము	4		41847	ఆకెళ్ళ సూర్యనారాయణరావు	ఖాళీ
	204	4		2874	పి. డబ్లియు. డిపార్టుమెంటు ఆయన్	పశువుల ఆసుపత్రి
	205	0		42411	కోకా వెంకటసుబ్బారావు	నివేశనధివనములు
	206/భాగము	0		27668	కాకినాడ మ్యునిసిపాలిటీ	వీధి
వార్డు నెం. I. బ్లాకు నెం. 23.	849	12		9949	కొమ్మిరెడ్డి భాస్కర రామమూర్తి	ఖాళీ
	851	0		3084	నూకలమ్మ ఆలయము	ఆలయము
	852/1	0		7896	పిఠాపురం మహారాజా	ఖాళీ
	852/2	0		955	సీరం జయ్యన్న	పెంకుటిల్లు
	853	0		5346	కుందం బీబీ	పూరిల్లు
	854	0		4856	గుత్తుల బసవయ్య	డిటో
	855	0		3972	బొంతుల కొండయ్య	డిటో
	856	0		3850	మాకిన వెంకన్న	డిటో
	857	0		3397	కొండమంచిల సీతయ్య	పెంకుటిల్లు
	858	0		3345	చోహాం హీరాబాయమ్మ	డిటో

నోటీసు

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. No. 382/39 I. A. No. of 41

వాది:—ముక్కాల కామాక్షమ్మ వల్ల పొందిన పవరు ఆఫ్ అటర్ని యేజెంటు ముక్కాల కేశవులుశెట్టి.

ప్రతివాదులు:—బాలిరెడ్డి రామసుబ్బారెడ్డి వరఫ్ నల్లారెడ్డి, and others

ప్రతివాదులకు నోటీసు

ఈ నెంబరున వాది పొందియుండు ప్రిలిమినరీ డిక్రిని పట్టి ఫయినలు డిక్రి యిప్పించుమని పిటీషను పెట్టినందుకు ప్రతివాదులకు నోటీసుకుగాను తే 5-6-1942 దికి వాయిదా వేసియున్నది ఆదినం పగలు 11 గంటలకు కోర్టుకు హాజరై ప్రతివాదుల ఆక్షేపణలను తెల్పుకోవలెను లేనిచో ఫయినల్ డిక్రి ప్రాయనుచేయుదురు. యీ నోటీసు 1 టో ప్రతివాదికిన్ని వారి కమాన్లు అయిన మిగత ప్రతివాదులకున్ను.

పి. వి. కృష్ణయ్య.
వాది ప్లీడరు.

శూలామృతము

ఎన్నియేండ్లనుండి యుండిన కడుపునొప్పి అయినను పూర్తిగా నివారించును. అనేక మంది వైద్యులున్ను తమరోగులకు పుపయోగించుచున్నారు. వెల 1 డబ్బి 40 రోజులకు రు 3/- పోస్టేజి అ. 7/-

రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కార్వేటినగరం, చిత్తూరుజిల్లా.

Rs. 5000 REWARD



దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిసారులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముపశీతనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణము లేనిచో డబ్బు వాపసుచేయుదుము. గంటలో వీర్యమును గట్టివరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, ఈ గ్రిలలం పెంపెడ్ క్రీమ్ రు. 3 సీసా (పైపూతకు)

Dr. A. S. Murthy, Chicacole.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయైనను మా "అమెరికన్ న్యూగోల్డు"న ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజతచెవిపోగులు, 2 చేతిఉంగరములు ఒకజతసుండీలు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

INDO BRITISH COMMERCIAL CO.,
(A. Pt. M.) Pathankote 1 (2-94)

యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

10 చుక్కలు గాని 2 బిళ్లలు గాని పుచ్చుకొనుడు.

మీరు పూర్తిగా బలహీనులై, అలసిపోయినపుడు, బలమును, సత్తువను చేకూర్చుటలో ఫాస్ఫరైనోకు సాటియైనది వేరొకటి లేదు. అది మీరు కోల్పోయిన బలము, సత్తువ, జీవశక్తి తిరిగి చేకూర్చును.

PHOSFERINE
ఫాస్ఫరైన్

నరముల అలసటవలన కల్గిన బాధలన్నిటిని పోగొట్టును.

ప్రొప్రైటర్లు:
ఫాస్ఫరైన్ (ఆట్టన్ & పార్సన్స్)లిమిటెడ్
వాటర్‌ఫోర్డు, ఇంగ్లండు.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
రు 1 కి పూ 30.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల

చ్యవనప్రాసలేహ్యం
క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥వాటిని బండించి రక్తవృద్ధినిచ్చును. తూ॥ 20డబ్బరు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శ. ఏ. అందు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

అమ్మకానికి పుస్తకములు

తంజావూరాంధ్రనాయకరాజచరిత్ర కరుగంటి సీతారామయ్యగారు రచించినది. తంజావూరును పరిపాలించిన ఆంధ్రనాయకరాజుల చరిత్రోదంతము లు సవిస్తరముగా వివరింపబడియున్నవి. అనేక చిత్రపటములతో సంకలితమై యున్నది. వెల 1-0-0.

భీష్ముడు గ్రంథకర్త: పొణకా పిచ్చిరెడ్డి వెల రూ 1-0-0 ఇది ఒకనాటకము. నాటకకథా ధురంధరుడైన హెన్రిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాండు' అను మూల గ్రంథముయొక్క ఆంగ్లానువాదము దీనికి మాతృక. కాలదేశాను సారముగా కొన్ని మార్పులతో ఇది అనువదింపబడియున్నది.

జీవనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ 1-0-0 ఇది కూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వెంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని ఆంధ్రీకరణము. కర్షక జీవితము, కర్షక ప్రబోధము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రమణీయమైన రచన.

కాంగ్రెసుచరిత్రగ్రంథకర్త: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య వెల రూ 2-8-0 అఖిలభారతకాంగ్రెసు పుట్టినదాది నిన్న మొన్నటిదనుక ఏబదియేండ్లకాలము గాలించిన సంరంభమంతయు విపులముగా ఈ గ్రంథమునందు వివరీకరింపబడియున్నది. కాంగ్రెసు నాయకుల ఉద్యోగులుకూడ సమయోచితముగా ఇందు చేర్పబడియున్నవి. కాంగ్రెసు అధ్యక్షుల బొమ్మలుకూడ ఉన్నవి. కాంగ్రెసువాది యనుకొను ప్రతివ్యక్తియు చదివి తీరవలసిన గ్రంథము ఖద్దరు గుడ్డ బైండు నేయి పుటలు.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుచెట్టివీధి, మద్రాసు.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ అ॥ జ్యేష్ఠము॥ చతుర్దశి
1942 సం॥ మే 29 శుక్రవారం
శు॥ నక్షత్ర ప 1-35 విశా ప 3-25 శర్మం రా 7-10 మొ 8-40 కు.
శు॥ పూర్ణిమ మే 30 శనివారం
శ॥ పూ ప 11-15 అనూ 1-51 శర్మం రా 7-5 మొ 8-34 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ మే 28-వ తేది
గురువారము

ఆంగ్లవర్తకులకు గుత్త

కొన్ని బ్రిటిషువర్తకసంఘములు ఇటీవల నీ దేశమును ప్రవేశించి అనుసరించుచున్న వర్తకపద్ధతులును, భారతప్రభుత్వమువారు వానికొనగుచున్న ప్రోత్సాహమును; భారతీయ వర్తకులకును, పారిశ్రామికులకును చాల అలజడి గల్గించుచున్నవి. ఈ సంఘములలో యునైటెడు కింగ్డం కమ్మర్షియల్ కార్పొరేషను ముఖ్యమైనది. ఇరాక్, ఇరాన్ మొదలగు మధ్యప్రాచ్య దేశములన్నిటికిని, కొన్ని సరకులసప్లయి చేయుటకు బ్రిటిషు ప్రభుత్వమువారి సంఘమున కిపుడు గుత్త యొసగినటుల దెలియుచున్నది. భారతదేశమునకు ఇదివరకు ఇతర దేశములతో గల ఎగుమతి దిగుమతుల వాణిజ్య మంతయు యుద్ధపరిస్థితులచే అరికట్టబడెను. ఇక భారత దేశమునకు మిగిలియున్నదిగూడ, ఈ మధ్యప్రాచ్యదేశములే. భారతీయవర్తకులు, కొంద రిటీవల, కొన్నినూనెలను నూనె గింజలను మధ్యప్రాచ్యదేశముల కెగుమతి చేయుటకు లైసెన్సు కొరకు దరఖాస్తు చేయగా, సదరు సరకును యునైటెడు కింగ్డం కమర్షియల్ కార్పొరేషనుద్వారా విక్రయించుకొనిననే దప్ప, లైసెన్సు నొసగుటకు వీలు లేదని భారత ప్రభుత్వాధికారులు సమాధాన మొసగినటుల దెలియుచున్నది. భారతీయాధికారులీవిధానము వలన, దేశీయ పారిశ్రామికులవలనను, వర్తకులవలనను సిద్ధాంతము నను సరించియే అయియున్నయెడల— ప్రజలయందత్యధికసంఖ్యాకు లుపయోగించుచున్న, తెలుగు భాషయందు ప్రభుత్వ వ్యవహారముల జరుపుటకు నిశ్చయించుకొనవలసినది. లేనిచో, మహారాష్ట్ర, కన్నడములనైన నుపయోగించవలసినది. అటులగాక, ఆంగ్లమునకు బదులు వుర్దూనుపయోగింపవలె నని శాసించుటవలన, ఒకప్రాయి భాషకు బదులు మరొకభాషను ప్రవేశపెట్టుట దప్ప, వీరు గావించిన సంస్కరణ మెద్దియు గనుపింపదు.

ఈ సందర్భమున, ప్రభుత్వమువారు, ప్రభుత్వ వ్యవహారములలో దేశభాషలయొక్క స్థానమును స్పష్టముగ నిర్ణయించి యుండకపోవుట శోచనీయము. ప్రజాబాహుళ్యతకు సంబంధించిన న్యాయస్థానములయందును, జిల్లాయధికారులు ప్రజలతో నడపు వ్యవహారములయందును, వుర్దూనే ఉపయోగింపవలెనా, లేక దేశభాషల నుపయోగింపవలెనా? బ్రిటిషు ఇండియాయందు నేటికిగూడ, స్థానిక న్యాయస్థానములందును ప్రజలకు సంబంధించిన వ్యవహారములందును అధికారులు దేశభాషలలో వ్యవహరింపవలెనను నియమము గలదు. నైజాం ప్రభుత్వమువారు, వుర్దూభాషను రాజభాషగ వ్యాపింపజేయవలెనను ఉత్సాహములో, దేశభాషల కుండవలసిన స్థానమును విస్మరింపరని నమ్మెదము.

దేశీయ పరిశ్రమలును, వాణిజ్యమును ఈ విధముగ శిథిలపరుపబడినయెడల, యుద్ధానంతరమైనను తిరిగి కోలుకొనుట దుస్సాధ్యము. బ్రిటిషు ప్రభుత్వమువారు 1940 సంవత్సరమున, బొల్కనురాష్ట్రములలోను, ఇతర తటస్థదేశములలోను, అక్షరాజ్యముల వాణిజ్యమును నిర్మూలించుటకును, వారి వాణిజ్యమునంతను గూడ తాము లాగుకొనుటకును, ఈ కార్పొరేషనులను నియమించిరి. వానికవసరమగు పెట్టుబడులనుగూడ తామే సప్లయిచేయుటకు నిశ్చయించుకొనిరి. బ్రిటిషుప్రభుత్వమువారపుడు గావించిన ప్రకటనయందు, యుద్ధానంతరము గూడ, ఈ కార్పొరేషనులు వ్యాపారము సాగించుచునే యుండు నని వెల్లడించిరి. బొల్కను రాష్ట్రములు శత్రుస్వాధీనమైనపిదప నీ కార్పొరేషను వారు తమ వ్యాపారములను భారతదేశమునకును, మధ్యప్రాచ్యదేశములకును మార్చుకొనిరి. ఈ కొలది కాలములోనే, కార్పొరేషనువారి వ్యాపారపద్ధతులవలన, నీ ప్రాంతములలో బ్రిటిషువాణిజ్యము చాలవేగముగ వ్యాపించెను. భారతప్రభుత్వమువారు ఈపోటీనుండి దేశీయ వాణిజ్యమునకు ఇపుడు రక్షణ యొసగనియెడల, యుద్ధానంతరముగూడ ఈ దేశపు పరిశ్రమలును వాణిజ్యమును మరింత చిక్కుపడవలసి వచ్చును.

నైజాం-ఉర్దూ

నైజాం సంస్థానమునం దికమీద అధికారు లందరునూ తమ కార్యాలయములలో ఉర్దూభాషయందే వ్యవహరించుచుండవలెనని, నైజాం ప్రభుత్వమువారిపుడు గావించిన యుత్తరువు, సరియైనదని తలంపము. అట్లనుటలో, సంస్థానవ్యవహారములలో, విదేశీయ మగు ఆంగ్లభాషా వ్యాసంగమును తొలగింపరాదని మా యుద్దేశము గాదు. ఆ విషయమున నైజాం ప్రభుత్వమువారితో మేము పూర్తిగ నేకీభవించెదము. కాని, నైజాము సంస్థానమునందలి ప్రజాబాహుళ్యమునకు ఆంగ్లభాషకువలెనే, ఉర్దూగూడ పరాయి భాషయే. ఆ సంస్థానమున గల 140 లక్షల ప్రజలలో 80 లక్షలకు పైగా తెలుగువారు. మిగిలినవారు మహారాష్ట్రులు, కన్నడులు. నైజాం ప్రభుత్వమువారు, ఆంగ్లభాషను వదలివేయవలెనని నిశ్చయించుకొనుట—ప్రజల భాషయందే ప్రభుత్వ వ్యవహారములు జరుపబడవలెనను సిద్ధాంతము ననుసరించియే అయియున్నయెడల— ప్రజలయం దత్యధికసంఖ్యాకు లుపయోగించుచున్న, తెలుగు భాషయందు ప్రభుత్వ వ్యవహారముల జరుపుటకు నిశ్చయించుకొనవలసినది. లేనిచో, మహారాష్ట్ర, కన్నడములనైన నుపయోగించవలసినది. అటులగాక, ఆంగ్లమునకు బదులు వుర్దూనుపయోగింపవలె నని శాసించుటవలన, ఒకప్రాయి భాషకు బదులు మరొకభాషను ప్రవేశపెట్టుట దప్ప, వీరు గావించిన సంస్కరణ మెద్దియు గనుపింపదు.

ఈ సందర్భమున, ప్రభుత్వమువారు, ప్రభుత్వ వ్యవహారములలో దేశభాషలయొక్క స్థానమును స్పష్టముగ నిర్ణయించి యుండకపోవుట శోచనీయము. ప్రజాబాహుళ్యతకు సంబంధించిన న్యాయస్థానములయందును, జిల్లాయధికారులు ప్రజలతో నడపు వ్యవహారములయందును, వుర్దూనే ఉపయోగింపవలెనా, లేక దేశభాషల నుపయోగింపవలెనా? బ్రిటిషు ఇండియాయందు నేటికిగూడ, స్థానిక న్యాయస్థానములందును ప్రజలకు సంబంధించిన వ్యవహారములందును అధికారులు దేశభాషలలో వ్యవహరింపవలెనను నియమము గలదు. నైజాం ప్రభుత్వమువారు, వుర్దూభాషను రాజభాషగ వ్యాపింపజేయవలెనను ఉత్సాహములో, దేశభాషల కుండవలసిన స్థానమును విస్మరింపరని నమ్మెదము.

వ్యాఖ్యలు-విమర్శలు

భారతదేశ స్వాతంత్ర్యమే తమయొక్క ఆశయం కూడానని, ఆసియా ఖండంలో నూతన వ్యవస్థను స్థాపింప సమకట్టామనీ జపానువారు కావించే ప్రచారం ఎంతబూటకమో గ్రహించటానికి డాక్టరు రాజేంద్రప్రసాదుగారు ఒక్క నిదర్శనం చాలునంటున్నారు. జపాను పరిపాలన కింద వుండే కొరియా, మంచూరియాల గతి చూస్తే నాలు జపాను యొక్క మహాదాశయాల పస బయటపడుతుంది!

* * *

సామ్రాజ్యకాంక్ష వదలనంతవరకు బ్రిటనునుంచిగాని, జపానునుంచిగాని భారతీయులు లేవిధమైన సహాయాన్నీ ఆశింపజాలరు. భారతస్వపరిపాలన భారతప్రజల స్వయంకృషిపైనే ఆధారపడివున్నది. గాని ఇతరుల దయాధర్మం ఎంతమాత్రం కాదు. అందుచేత భారతీయులు కాలే పెనంమీదినించి మండేపొయ్యిలోకి దూకటానికి ప్రయత్నించరాదు. జపానువారి చరిత్రనుబట్టి చూస్తే, పరాధీనజాతులకు వారిని మిత్రులనుకోడంకంటె శత్రువులుగా భావించకతప్పదు.

* * *

ఊత్కళమంత్రివర్గంయొక్క పుటకల్లోనే అది బాలారిష్టదోషాలనుగడిచి బతుకుతుందని ఎవ్వరూ భావించలేదు. ఒరిస్సారాష్ట్ర గవర్నరు మంత్రులకు మద్దతు యివ్వకపోతేనూ, ఒరిస్సామంత్రులు పార్లమెంటరీసంప్రదాయాలప్రకారం ప్రవర్తిస్తేనూ ఇదివర కెన్నడో ఈ మంత్రివర్గం అంతరించవలసి వుండేది. ఇన్నాళ్లీ మంత్రివర్గం మనివుండటమే ఆశ్చర్యపడవలసిన విషయం.

* * *

ప్రతికూల పక్షసభ్యులను ఖైదులో ఆణచిపెట్టడంవల్ల మంత్రివర్గం వారింతవరకూ మెజారిటీని సంతరించుకోగలుగుతూవచ్చారు. కాంగ్రెసు పక్షం వారుపరిపాదింపదలచిన విశ్వాసరాహిత్య తీర్మానాలపైన వోటు చెయ్యటానికి నిర్బంధంలోవుండే సభ్యులకు అనుమతి యిచ్చినప్పటికీ మంత్రివర్గ మేజారిటీ మాయమైపొయ్యేది. ఉపఎన్నికలందు కాంగ్రెసు అభ్యర్థులకు కలిగినఅఖండవిజయం చూచి ఐనా గోదావరీస్ మిశ్రాప్రభృతులు తమ మంత్రిపదవులకు రాజీనామా లిచ్చి యుండవలసింది.

* * *

స్వభావసిద్ధమైన వూపిరితిత్తు లుండాలేగాని కృత్రిమంగా గాలిని వూది మనిషిని ఎంతకాలం బ్రతికించగలరు? ఉత్కళమంత్రివర్గపక్షంనించి మరియిద్దరు సభ్యులిప్పుడు విడిపొయ్యారు-కల్లికోట రాజాగారు, ప్రజసుందరదాసుగారూ. ఈ యిరువురూ కైదోగడంతో 58మంది సభ్యులుండే ఒరిస్సా శాసనసభలో మంత్రివర్గ పక్షాన 26కు మాత్రమే వుంటారు. ఏయింద్రజాలంకూడా ఒరిస్సామంత్రిపర్గాన్ని ఈమారు ఓటమినుండి సంరక్షించలేదు.

* * *

అల్పసంఖ్యాక సంఘాలకు న్యాయంగా చెందవలసినదానికంటె ఎక్కువ అనుభవించడమే కాంగ్రెసు ఇంతవరకు అవలంబిస్తూవస్తున్న విధానమనీ, న్యాయంగా చెందవలసినంతవరకే యిస్తామని కాంగ్రెసు అన్నట్టయితే బ్రిటిషుప్రభుత్వాన్ని శాశ్వతంగా ఈ దేశంలో వుండమని కోరినట్లయ్యేదనీ శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు తమ పాకిస్థాన్ విధానానికి అనుకూలవాదంగా పేర్కొన్నారు.

* * *

కాంగ్రెసు మొదట ప్రత్యేక నియోజకవర్గాలకు, సిమ్మట కమ్యూనల్ అవార్డుకూ ఆంగీకరించడం చేతనే ముస్లిలీగు నేడు పాకిస్థాన్ విధానం ప్రకారం ఇండియాను రెండు ఖండాలుగా చీల్చ మంటున్నది. కాంగ్రెసు యొక్క ఈ దౌర్బల్యాన్ని గ్రహించే బ్రిటిషు ప్రభుత్వం కూడా ముస్లిలీగు మొదలైన ప్రజాశయప్రతికూలకక్షులను ప్రోత్సహిస్తున్నది. స్వాతంత్ర్య నిరోధక శక్తులకు లోబడక కాంగ్రెసు ఇంతటనైనా జాతీయవిధానాన్ని సంరక్షించ దనునేగాని, శ్రీమాన్ రాజగోపాలాచార్యులుగారి సలహాను అనుసరించినట్టయితే దేశానికి అనర్థం తప్పదు.

గెస్టపో నాయకుని హత్యప్రయత్నం

ప్రేగులో కఠినశాసనముల అమలు

నేరస్థులజాడలను తెలుపువారికి గొప్ప బహుమానము

బెర్లిన్, మే 28:—

జర్మను ఆక్రమితదేశాలపై జర్మను అధికారియగు హెయిడ్రిచ్‌గారిని ప్రేగుపట్టణ సమీపమున జెకోస్లేవియా దేశీయుడు అటకాయించి గాయపరచిరి. వారు ప్రమాదావస్థలోనున్నట్లు విచి వార్తాసంఘమునకు తెలియుచున్నది.

క్రొత్త జర్మను ఉత్తరువులు

ప్రేగ్, మే 27:—

జర్మను ఆక్రమిత ప్రదేశములలో జర్మను రహస్య పోలీసుదళముల అధిపతిగానున్న హెయిడ్రిచ్‌గారిని చంపుటకు జెకోస్లేవేకియా ముఖ్యపట్టణమగు ప్రేగుదగ్గర నేడు సాయంత్రం 8½ గంటలకు ప్రయత్నము జరిగినట్లు జర్మను రేడియో ప్రకటించినది. "హత్యాయత్నమొనరించినవారి ఆచూకి తెలిపినవారికి కోటి క్రౌనులు బహుమతి యొసగబడును. నేరస్థుడు బయటపడకుండ దాచుప్రయత్నము చేయువారికిని, నేరమెవరుచేసిరో తెలిసియుండియు చెప్పనివారికిని ఉరిశిక్ష తప్పదు.

ప్రేగులో మే 27 వ తేదినాడును 28 వ తేది ఉదయమువరకును ప్రజలెవ్వరును బయటకు రాకుండిరి. సినిమా శాలలు నాటకశాలలన్నియు మూసివేయబడును. వీధులలో క్షితిరుగాడుచు అధికారులు పిలిచినపుడాగకుండువారిని దయాదాక్షిణ్యములు చూపకుండ వెంటనే కాల్చివేయుదురు.

ప్రేగు రేడియో ప్రకటన

జర్మను అధికారులకు లోబడియున్న ప్రేగురేడియో ఈయుదంతమును తెలుపుచు, జెకోస్లావేకియా యువకులను నిర్బంధముగా జర్మనుసైన్యములో చేర్చుకొనుటకును, బొహీమియా మొరేవియా రాష్ట్రములలో మే 7-వ తేది హిట్లరు చేసిన శాసనములప్రకారము నిరంకుశపరిపాలన అమలు జరుపుటకును హెయిడ్రిచ్ గారు సంకల్పించినయెడ, ఆసంగతిని ప్రేగులోని తన క్రింది అధికారులకు తెలియజేసిరనియు వెల్లడించుచున్నది. నేరస్థునికి సహాయముచేయువారి కుటుంబములతో సహా చంపివేయబడుదురని హెచ్చరించెను. హత్యాయత్నఫలితంగా జెకోస్లావేకియాలో బొహీమియా మొరేవియా రాష్ట్రములలో అత్యవసరపరిస్థితు లుదయించినట్లు జర్మనుఅధికారులు ప్రకటించి, పైరీతిగా కఠినమగు ఉత్తరువులు గావించిరి. ఇంకను మరికొన్ని ఉత్తరువులు అమలు జరుగును.

హెయిడ్రిచ్‌గారి ఘోరకార్యములు

బొహీమియా మొరేవియాలకు ప్రొటెక్టరుగా హెయిడ్రిచ్‌గారు వాన్ న్యూరాత్‌గారి స్థానమున నియమింపబడిరి. తర్వాత జర్మను ఆక్రమితదేశము లన్నిటిపైన వీరు అధికారము పొందిరి. జర్మనుల ప్రాణములు కావలెనైన తీసినచో, అంతకు ప్రతీకారంగా చంపివేయుటకై జర్మనులు ఖైదులోనుంచిన ఆక్రమితదేశముల వారిని నిర్దాక్షిణ్యముగా చంపుటకు సాహసించిన వారు వీరే. వీరిటీవల ఫ్రాన్సు వచ్చిరి. బ్రిటనుపట్ల అభిమానమువూపు ఫ్రెంచివారి నందరిని త్రొక్కివేయుటే వీరికాకయొక్క ఉద్దేశ్యము. వీరొనరించిన ఘోర కార్యములను బట్టి జర్మనీలోను ఆక్రమిత దేశములలోను వారిపేరు అన్నచో హడలుగానుండెడిది.

రష్యను రేడియో అభినందనం

మాస్కో, మే 28:—

ఘోరులును దుష్కర్ములును తీవ్రమైన అపఖ్యాతి గణించినవారును అగు హెయిడ్రిచ్‌గారిని తుదముట్టించుటకు యత్నించి, బాధలనొందిన అనేకమంది తల్లుల యొక్కయు, భార్యలయొక్కయు, పిల్లల యొక్కయు పగతీరుటకు తోడ్పడిన యటువంటి రష్యను రేడియో అభినందించుచు జనులను సర్లక్ష్యముగా ఉరితీయు జర్మను అధికారులు తమ ప్రాణములను అరచేతిలో పెట్టుకొని సంచరించవలసిన శాలలు వచ్చినందుకు సంతసించెను. హెయిడ్రిచ్‌గారివల్ల బాధలనొందిన నార్వే, ఫ్రాన్సు, హాలెండు దేశీయులు, వారిని హత్యచేయుటకు ప్రయత్నించిన పురుషుని వెయ్యిరెట్లతో అభినందించుచున్నారని బ్రిటిషు రేడియో చెప్పెను.

బర్మాలో సాల్వీనువద్ద యుద్ధం

చైనావారి స్థావరములపై జపాను బాంబులు

చుంకింగు, మే 27:—

బర్మాలోని సాల్వీనునదీ ప్రాంతం వెంటనున్న చైనావారి స్థావరములపై జపానువారు నిరంతరముగా బాంబులు వేయుచున్నారు.

ఒరిస్సా మంత్రివర్గ ప్రతిష్టంభన

మంత్రివర్గ పక్షమునుండి ఇద్దరు తొలగుట

మంత్రివర్గ విధానపు విమర్శ

కటకం, మే 27:—

కల్లికోట రాజా, ప్రజసుందరదాస్, ఇద్దరు మంత్రివర్గపక్షానికి తమ సహాయసంపత్తి చేసేదిలేదని ప్రకటించటంవల్ల మంత్రివర్గంలో ప్రతిష్టంభన కలిగేట్లు కనిపిస్తోంది. ఇద్దరుయూలాన 58 సభ్యులుగల సభలో మంత్రివర్గ పక్షానికి 26 గురు సభ్యులే ఉంటారు. ఇంకా రెండు స్థానాలకు ఉప-ఎన్నికలు జరుపవలసి ఉన్నవి.

మంత్రివర్గంపై ఆరోపణలు

మే 24వ తేదీన ఒరిస్సాలో జాతీయయుద్ధరంగ నిర్మాణంకోసం మంత్రివర్గపక్ష సమావేశంజరిగింది. ఇద్దరు సభ్యులు మంత్రివర్గంపై తీవ్రమైన ఆరోపణలు గావించారు. పార్టీ సభను సరిగా ఇంతవరకు పిలువలేదనీ బరంపురంలో జరిగిన నిర్ణయం ప్రకారం చెప్పిన మంత్రుల నింకా నియమించలేదని, మంత్రివర్గం వచ్చి 6 మాసాలైనా, అనుకున్న ప్రకారం సలహాసంఘం నియమింపబడలేదనీ, ఒక పార్లమెంటరీ సెక్రటరీ నియామకం ఒక పత్రిక ఏర్పాటుకు విరాళం పార్టీసంప్రదింపు లేకుండానే చేయబడిందనీ, యుద్ధయత్నాలకు మంత్రివర్గం చేసిందేమీ లేదనీ, కాంగ్రెసు ప్రభుత్వంకన్నా తీరు వెలిగించిందే మీ లేదనీ చెపుతూ, తమప్రసక్తి లేకుండా జరిపిన కార్యాలకు తామే బాధ్యులని ప్రజలతలంపరాదనీ, అందువల్ల మంత్రివర్గపక్షానికి తమ సహాయసంపత్తులు ఉపసంహరించుకుంటూ స్వతంత్రసభ్యులుగా పై ఇద్దరు సభ్యులు శాసనసభలో ఉంటామని చెపుతున్నారు.

పార్టీలబలాలు

వీరిద్దరు మంత్రివర్గ పక్షమును వదలిపోవడంవల్ల యిప్పుడు అసెంబ్లీలో మంత్రివర్గ పక్షంవారు 26 మంది మాత్రమే వున్నారు. మొత్తము సభ్యులు 58 మంది వున్నారు. ఇంకా రెండు బైఎలెక్షనులను జరుపవలసి వున్నది. అసెంబ్లీలో కాంగ్రెసువారు అధ్యక్షునితో కలసి 30 మంది వున్నారు. స్వతంత్రపక్షంవారిద్దరున్నారు. మొత్తం 58 మంది అధ్యక్షుడు కాకుండా కాంగ్రెసుపక్షంవారు 29 మంది. మంత్రివర్గ పక్షంవారు 26 మంది. స్వతంత్రపక్షంవారు 2 మంది వున్నారు.

పార్టీనాయకునకు చీలిపోయిన సభ్యులలేఖ

కటకం, మే 27:—

కల్లికోట రాజా బహద్దరుగారున్నూ ప్రజసుందరదాసుగారున్నూ, ఊత్కళశాసనసభలో మంత్రివర్గపక్షమును వదలివేస్తూ ప్రధానమంత్రి పర్లాకిమిడి రాజాగారికి వ్రాసిన లేఖలో యీలాగు వున్నది.

"మేము కొన్ని పరతులను కోరుతూ మంత్రివర్గం వారికి ఒక లేఖను వ్రాశాము. మంత్రివర్గం వారు వాటిని లెక్కచెయ్యలేదు. మా లేఖ విషయంలో వ్యవహారదక్షులు కానివారు వలంబించే పద్ధతిని మంత్రివర్గంవా రవలంబించారు. గనక మే మిటుపైనికూడా అసెంబ్లీలో మంత్రివర్గ పక్షంలోనే వున్నయెడల దొరతనంవారు యిటుపైని చేయబోయే అన్ని పనులలోను మేము కల్పించుకున్నవారమవుతాము. మాకు తెలుపకుండానూ మా అనుమతి పొందకుండానూ వారు చేసే పనులకు బాధ్యులముగా వుండుట మాకిష్టము లేదు. యునైటెడు నేషనలుపార్టీ సభలు చాలా అరుదుగానే జరిగాయి. స్వరాజ్య పార్టివారు మిక్కిలి తరుచుగా సభలను జరిపి తమ పద్ధతిని నిర్ణయిస్తూవున్నారు. మంత్రివర్గం యేర్పడుటకు పూర్వం బరంపురంలో జరిగిన సభలో యిరవయిమంది మంత్రులు వుండాలని మంత్రుల సంఖ్య నిర్ణయించబడెను. ఆ సంఖ్యప్రకారము నిశుద్ధంచబడవలసిన మంత్రుల నందరిని యిప్పటివరకు నియమించనేలేదు. పార్టీవారి పద్ధతిని నిర్ణయించుటకున్నూ మంత్రులకు సలహా చెబుతూవుండడానికిన్నీ ఒక సలహా సంఘమును యేర్పరచవలెననికూడా యిదివరకు నిశ్చయింపబడెను. ఆ సంఘముకూడా యిప్పటివరకు యేర్పడలేదు. మంత్రుల పార్టీవారితో ఆలోచించకుండానే చాలా ముఖ్యమైన యేర్పాటులను కూడా చేస్తూవున్నారు. పార్టీవారి నిర్ణయమునకు విరుద్ధముగా వీరు ఒక పార్లమెంటరీ శిక్షకరీని నియమించారు. ఒక క్రొత్త పత్రికను ప్రారంభించుటకు సహాయార్థము పార్టీవారితో ఆలోచించకుండానే మంత్రులు చాలా పెద్దమొత్తము నిచ్చారు. యుద్ధసన్నాహములకు ఇంకా చాలా అధికముగా జరుపుటకు మంత్రు లెట్టి ప్రయత్నమును చేయుటలేదు. ప్రజల దుస్థితిని తొలగించడమే దొరతనమువారికి ముఖ్యకర్తవ్యమైనప్పటికి ఈ నిమయములో మంత్రులు యట్టి ప్రయత్నమును చెయ్యలేదు.

పసిఫిక్ రంగ పరిస్థితి

వాషింగ్టనులో పరిశీలన

చైనాకు సప్లయిగురించి ఆలోచనలు

ఆస్ట్రేలియాకు ప్రమాదం పోలేదను సూచన

వాషింగుటను, మే 27:—

అన్ని పసిఫిక్ రంగముల స్థితి ముఖ్యంగా చైనాలో జరుగుచున్న విషమ సంఘటనలను గురించి పసిఫిక్ యుద్ధకౌన్సిలు ఇవాళ అధ్యక్షు రూజ్వెల్టుతో 90 నిమిషములసేపు శ్వేతభవనమున చర్చించెను.

సభ మంచి స్వచ్ఛకరపద్ధతిగ జరిగినదనీ అన్ని పసిఫిక్ రంగములందు పరిస్థితి ఆ రంగములందు సరళరాస్థితిలో సమీపరిశీలించబడెను. అని బ్రిటిషుగాయబాతి హోలిఫాక్సు ప్రభువు చెప్పెను.

ఒకప్రశ్నకు హోలిఫాక్సుప్రభువు జవాబిచ్చుచూ, చైనాసంగతి ప్రత్యేకంగా చర్చించబడెను. ఆ దేశం సరళరాస్థితిలో యుద్ధతంత్రము గురించిన సమస్యలను చర్చించిరి, అని అతడు చెప్పెను.

ఆస్ట్రేలియాకు దండయాత్ర ప్రమాదం లేదనే వారు చాలా ధైర్యంగలవారుగా ఉండాలి. ఆస్ట్రేలియాకు ఉపద్రవము పోయిందని ఎవరూ అనుకొనుటలేదు. అని హోలిఫాక్సుప్రభువు చెప్పెను.

న్యూజిలాండుమంత్రి వాట్‌గారు తమ దేశంలో రక్షణఏర్పాట్లు ఎక్కువ చేయబడుటవల్ల అక్కడిస్థితిబాగాఉన్నదని చెప్పెను.

చైనామంత్రి సూంగుసభ తర్వాత అతడు వుల్లాసట్టంగురించి హోలిఫాక్సుతో మాట్లాడుటకు శాబోలు శ్వేతభవనమున వుండెను.

అధికలాభాల పన్ను వాపసు

ఇండియా ప్రభుత్వ నిర్ణయములు

ఢిల్లీ, మే 27:—

యుద్ధానంతర కార్యక్రమనిర్ణయకమిటీవారితో సంప్రతించిన మీమట్టు యీ క్రింది నిర్ణయంగా ఇండియా ప్రభుత్వము తీర్మానించెను.

యుద్ధము ముగిసినతర్వాత మూడుసంవత్సరములలోగా ప్రస్తుతం వసూలుచేయబడే అధికలాభాల పన్ను వాపసుచేయబడును కాని, ఇండియా గవర్నమెంటువారు ఆమోదించగల ప్రయోజనములకు వేరేకైనను, ఆ వాపసు మొత్తము జరూరుగా కావలసియున్నదని ఋజువు చేసినయెడల యుద్ధం ముగిసిన మొదటిసంవత్సరంలోనే సదరు అధికలాభాలపన్ను ఎవరికైనను వాపసుచేయబడగలదు.

అధికలాభాలలో రూపాయకు 0-10-8 వంతుభాగం అధికలాభాల పన్నుగా నిర్ణయింపబడును గనుక యీ పన్ను మొత్తంలోని అయిదవవంతు భాగమును 1-7-42 తేదీకి పూర్వంగాని, సదరుపన్నును చెల్లించవలసినదిగా డిమాండునోటీసు యివ్వబడిన 30 రోజులలోగాగాని గవర్నమెంటుకు దాఖలుచేసినయెడల ఆకితిగా దాఖలుచేయబడిన మొత్తములోని సగము భాగము ఒక నిర్ణీతతేదీకి, నిర్ణీత పరతులప్రకారం వాపసుచేయబడును. ఈ తేదీయున్నూ యీ పరతులున్నూ తరువాత నిర్ణయింపబడును.

యుద్ధానంతరం 3 సం॥ల లోగా గాక అంతకు పూర్వమే అధికలాభాల పన్ను వాపసు చేయవలసినయెడల, యెటువంటి ప్రయోజనములకు ఆ ద్రవ్యమును వినియోగించినట్లయితే, ఆరీతిగా త్వరగా వాపసుచేయబడునో ఆ ప్రయోజనములు ఎట్టివో ముందు నిర్ణయింపబడును. యుద్ధానంతర కార్యక్రమ నిర్ణయ కమిటీవారితో సంప్రతించిన పిమ్మట ఆ ప్రయోజనములు యెట్టివో నిర్ణయింపబడును.

ఏ తేదీని యుద్ధము విరమింపబడునో ఆ తేదీ కాలాంతసారంగా ప్రకటింపబడును. ఆ తేదీనుండియే యుద్ధము పూర్తియైనట్లు యెంచబడును.

అన్నము అనగా యుద్ధానంతరం యెవరైనను యీ అధికలాభాలపన్ను వాపసు చేయబడినయెడల, వాపసు చేయబడిన మొత్తముమీద తిరిగి లాభాలపన్ను విధించబడును. ఆ రీతిగా ఆసామీకి వాపసు ఇవ్వబడిన మొత్తము ఆసామియొక్క కొత్తి లాభములలెక్కలో చేర్చబడును.

సిల్హట్‌లో నివేదికపు తుత్తర్వు

సిల్హట్, మే 26:—

సిల్హట్ జిల్లాలో ఎట్టి జోక్యం పులు సభలు జరుపరాదని భారతరక్షణనిబంధనల క్రింద జిల్లా మేజస్ట్రేటు ఉత్తర్వు చేసెను. నవంబరు 11 వ తేదీవరకు ఇవి అమలులోనుండును. ఎవరైనా సభ చేయదలచితే మూడు రోజులు ముందు మేజస్ట్రేటుకు తెలుపవలెను.

పండిత నెహ్రూ

మరల వార్ధాకు వచ్చెదరను సూచన

వార్ధాగంజి, మే 28:—

పండిత జవహర్‌లాలు నెహ్రూ సం. రా. కాం. సంఘ సమావేశమునకుగాను లక్నోవల్లిరి. అక్కడివారు తాము గాంధిమహాత్ముడితో మాట్లాడిన విషయములను దెల్పెదరని తెలియుచున్నది.

పండిత నెహ్రూ తిరిగి వర్ధాకు జూను 3 వ తేదీని రావచ్చును. అప్పటికి మౌలానా అబుల్‌కలాం ఆజాదుగారు కూడా రావచ్చునని తెలుస్తున్నారు.

ఆం. రా. కాంగ్రెసు సంఘ కార్యాలయము

బెజవాడమార్పుకు కారణము

శ్రీ ప్రకాశంపంతులుగారి ప్రకటన

మద్రాసు, మే 28:—

ఆం. రా. కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ ప్రకాశం పంతులుగారిట్లు వ్రాయుచున్నారు:—

నిన్నటి పత్రికలలో నా ప్రత్యేకవిజ్ఞప్తి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యాలయమును బెజవాడకు మార్చు విషయములో గడచిన వర్కింగుకమిటీ మీటింగులలో వాయిదాకాబడి, 26, 27 తేదీలలో బెజవాడలో జరిగిన మీటింగులలో బెజవాడకు మార్చుటకు యేకగ్రీవముగా ఒప్పుకోబడినట్లు వ్రాసినవారు. గడచిన వర్కింగుకమిటీ మీటింగులలో అందుకు సంబంధించిన తీర్మానం వివాదాంశముగానుండి నర్చింపబడిన తరువాత ఉపసంహరించుకోబడెను. మొన్నటి మీటింగులో ప్రస్తుత శుద్ధిపరిస్థితులను బట్టి, సముద్రప్రాంతములు వుండే పట్టణములకు ప్రమాదం గల్గుననే భయముయి యిప్పటి వరకు తీరనందుటచేత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యాలయమును బెజవాడకు తాత్కాలికముగా మార్చుటకున్ను, ఆఫీసు భళ్ళారిలోనూడా తగ్గించి పనిచేయుటకున్ను ఏకగ్రీవముగా అంగీకరింపబడినది.

నేను అధ్యక్షుడుగా మదరాసు వదలివెళ్లివోవటం తటస్థించేవరకు మదరాసులోనే ఉండుటకున్ను, మదరాసు వదలి పెట్టుట తటస్థించినయెడల ఒంగోలుతాలూకా దేవరపాడులో రెండవ కార్యస్థానమును పేరే ఒక సుమాస్తానుపెట్టుకొని నడిపించుటకును తీర్మానించబడెను.

ఆఫీసు కాగితములన్నియును బెజవాడకు కార్యకర్తకిన్ని, నాకు పంపువి నా మద్రాసు చిరునామాకును పంపుచుండవలెనని కోరుచున్నాను.

బర్మాను తిరిగి జయించే దెట్లా

స్వతంత్రదేశంగా ప్రకటించాలి

ట్రిబ్యూన్ హితవు

లాహోరు, మే 27:—

జనరల్ స్టిల్వెల్ ప్రకటనపై బర్మాను తిరిగి స్వాధీనపరచుకొనే దట్లా అను దానిపై ట్రిబ్యూన్ పత్రిక వ్యాఖ్య వ్రాస్తూ, బ్రిటిషువారి కింకా బర్మాను తమ క్రింద ఉంచుకోందమను అభిలాష లేదనియు, బర్మా స్వేచ్ఛవంతమైనదానిగ ఎదుచున్నామనియు అంగుకుగాను భారతదేశములోగల బర్మాప్రభుత్వమునకు అధిపతిగ బర్మీయుని నియమించవలెననియు తగిన విమానబలముతో స్వతంత్ర బర్మానేలతో బర్మాపైకి లంఘించవలెననియు హితవు చిచ్చువున్నది.

మదరాసు జెనరలు పోస్టాఫీసు

ఫస్టులైనుబీచిలో ఒక శాఖ

మద్రాసు, మే 28:—

1942 జూను 1 నుంచి ఫస్టులైను బీచిలో జెనరలు పోస్టు ఆఫీసున్నచోట జెనరలు పోస్టాఫీసుశాఖ ఒకటి పనిచేయుచుండును. అక్కడ అన్నివిధాల విచారణలు, స్టాంపుల అమ్మకం, ఇన్సూరెన్సు రిజిస్ట్రేషను, మనియార్డరు వగైరా పనులన్నియు నిర్ణీతకాలములో జరుగుచుండును. సాయంత్రం 4 45 గంటలకు తపాలా కట్టేస్తారు.

గవర్నరు యుద్ధనిధి

మద్రాసు, మే 28:—

మద్రాసు గవర్నరు యుద్ధనిధి మే 27 నాటికి 2,04,27,044-10-1 రూ॥ లు వసూలయ్యెను. ఇందు 27 వ తేదినిమాత్రం 1,524-10 6 రూ॥ వచ్చెను.

షియను తిరుగుదాడి - పురోగమనము

ఇజియం ప్రదేశములో క్రొత్తమార్పు

ముందుకువచ్చిన జర్మనుసేనను రషియనులు భేదించుట

విశేషమగు జర్మను సైనికనష్టము

స్టాకహోం, మే 28:—

ఖార్కోవు పట్టణమునకు దక్షిణమునన్నున్న ప్రాంతములోని రషియనుసేనలపై ఇజియం-బార్వెంకోవో ప్రదేశమునుండి బయలుదేరిన జర్మనుసేనలు దాడివెడలెను. కొంతసేన రషియనుసేనను దూసుకొనిపోయెను గాని ఈ విధముగా ముందుకు జొరబడిన సేనయొక్క పార్శ్వభాగములను భేదించి, రషియనుసేనలు జర్మనుసేనలలోనికి పోయినట్లును, రషియనులు పురోగమనము సాగించుచున్నట్లును జర్మనులు వెనుకకు వస్తున్నట్లును స్వీడెను దేశమునకు రషియానుండి సమాచారము తెలిసెను.

జర్మనుదాడి భగ్నమైనది

స్టాకహోం, మే 27:—

ఇజియం-బార్వెంకోవో ప్రదేశమునుండి రషియనులు చేయుచున్న జర్మనుసైన్యముయొక్క దాడి చెదిరిపోయినట్లు స్వీడెనుకు వచ్చిన వార్తలో కలదు.

రషియను సైనికాధికారులు వెలువరచిన వారపత్రికగూడ ఇట్టి సమాచారమునే వెలువరించుచున్నది. ఇజియం-బార్వెంకోవో ప్రదేశమువద్ద ఒక ముఖ్యమైనచోట జర్మనులు తిరుగుదాడి చేసినట్లు ఆపత్రిక వెల్లడించెను.

ఖార్కోవుపట్టణమునకు దక్షిణమున నున్న ప్రాంతమునుండి రషియనుసేనలు, ఇజియం-బార్వెంకోవో ప్రదేశమునుండి వచ్చుచున్న జర్మనుసేనలతో ఒకచోట తెగవాటిని సెట్టివేయుచు ముందుకు పోవునవనియు, ఇచ్చట జర్మనుదాడివలన తప్పిపోయినదనియు రషియను వార్తాసంఘమునకుగూడ యుద్ధరంగమునకు కబురు తెలిసినది.

ఖార్కోవుపట్టణము వంకకు దక్షిణమునకు నడచుచున్న రషియనుసైన్యముయొక్క వెనుకభాగమును నాశనముచేయుటకై ఇజియం-బార్వెంకోవో ప్రదేశమునుండి జర్మనులు గొప్పసేనలతో విజృంభించిరిగాని వారు రోజులనుండి యుద్ధము సలుపుచున్నను జర్మను ప్రయత్నము కొనసాగలేదు. పైగా రషియనులే దాడి ప్రారంభించి జర్మనులను తరిమివేయుచున్నారు" అని రెడ్‌స్టార్ పత్రిక వ్యాఖ్యానము చేసినది.

రషియను ప్రకటన

విషయమై రషియనురేడియో చేసిన ప్రకటన యిట్లున్నది:—

"ఇజియం - బార్వెంకోవో ప్రదేశమువద్ద జర్మనుసేనల దాడులనన్నిటిని రషియనులు తిప్పికొట్టిరి. శత్రువుకు విశేషమైననష్టము కలిగినది. ఇచ్చట నొకచోటను ఆక్రమించుటగాను శత్రువు విశేషమైన టాంకుల దాడియుతోనచ్చెను. కాని రషియనులు ఆ విధ్వంసక ఫిరంగిగుండ్లతో యుద్ధమును నిలిపివేసి శత్రుటాంకుపళకటములను నుగ్గునూచ మొనరించిరి. జర్మనులకుతగ్గక తప్పినదికాదు.

రషియను సైనికప్రకటనలోగూడ శత్రు సైనికదాడులు భగ్నమైనట్లుకలదు. శత్రువు కాల్బలదళములను టాంకులను గూడ ఉపయోగించెను.

ఖార్కోవు సమీపప్రదేశము

ఖార్కోవు పట్టణ సమీప ప్రదేశమున రషియనులు ఒక ముఖ్యమైన కొండప్రదేశమును పట్టుకొని డాన్‌టెట్సునదియొక్క కుడి ఒడ్డున స్థిరపడుచున్నారు. కొండయొక్క ఉత్తరభాగమునుండి చుట్టుప్రక్కల నున్న విస్తారమైన ప్రదేశమును స్వాధీనములో నుంచుకొనవచ్చును. డాన్‌టెట్సు నదియొక్క వంపును దాటి కుడిఒడ్డును రషియనులు ఆక్రమించుట చాలా తేలికైనపని. ఇచ్చటనుండి జర్మనులపై విజృంభించుట సులభము. ఇచ్చట స్థల మెంతవెడల్పుగా నున్నదో, అంతమేరయు రషియను టాంకులు ఫిరంగి సైనికదళము నిండియున్నవి. రెండుసార్లు జర్మనులువచ్చి అటకాయించుటకు ప్రయత్నించిరిగాని రషియను ఫిరంగిగుండ్లధాటికి ఓర్వలేక పరుగెత్తుకొనిపోయిరి.

ఖార్కోవు పట్టణ సమీప ప్రదేశమున రషియనులు తామిదివరకు పట్టుకొన్నస్థలములను దిట్టపరచుకొనుచున్నట్లు రషియన సైనిక ప్రకటన తెలుపుచున్నది

శత్రు విమానసనష్టము

మే 26వ తేదిని 82 జర్మను విమానములు క్రిందకూలినట్లును, రషియను విమానములు 28మాత్రమే నష్టమైనట్లును రషియనుప్రకటన లెక్కవేసెను.

ఇతర రంగములు

మాస్కో మే 27:—

ఒకచోట ఒక రషియను అశ్వికదళము 2100 మంది జర్మను సైనికాధికారులను సంహరించి 40 మైళ్ళ మేరను స్వాధీనమునకు తెచ్చుకొనినట్లును లెనిగ్రాడు రంగంలో జర్మను ఎస్. ఎస్. డివిజనుకు సంబంధించిన 300 మంది సైనికులను సైనికాధికారులను నాశనముచేసి ఒకకొండప్రదేశమున రషియనుల విజయముపొందినట్లును రెండురోజులలో 250 మంది జర్మనుసైనికులను బలిగొని 14 మరఫిరంగులను జర్మనుల మట్టికోటలను రక్షణస్థానములను స్వాధీనపరచుకొనినట్లును రషియను ప్రకటనల మూలంగా తెలియవచ్చుచున్నది.

షియాను జర్మనీ జయింపజాలదు

ను చేయుచున్న సహాయ మపారము

లండను, మే 28:—

ఇటలీలో పోలాండు స్వతంత్రప్రభుత్వ ప్రతినిధిగా నుండి బ్రిటనుకు తిరిగివచ్చిన గ్వాపిస్కీగారు రషియా బలమును గురించి ఇట్లు చెప్పిరి:—

బ్రిటనునుండి టాంకులు లారీలు ఫిరంగులు పందునుండ్లు విరివిగా రషియాకు వచ్చునవి. వీటిని ఇంత ఎక్కువగా బ్రిటను పని రషియనులు మొదట అనుకొనలేదు. ఇప్పుడు బ్రిటను ఔదార్యమును పరమానందమస్తులగుచున్నారు. నావలవచ్చిన ఈ యుద్ధసామగ్రిని లేవులలో కొను కార్యమును రషియనుకార్మికులు రాత్రిమున అత్యుత్సాహముతో నిర్వహించుచున్నారు. ఈ సామగ్రి దిగుస్థలము బాంబులువేయకుండ జర్మనువిమానము తిరిమివేయుటకు రషియనులు, బ్రిటను తాము పొందిన హరికేన్ స్పిట్‌ఫైరు నములనే వాడుచున్నారు."

చైనాలో ఇండియన్ ఏజెంటు జనరలు

చుంకింగ్, మే 27:—

చైనాలో ఇండియన్ ఏజెంటు - జనరలయిమించబడిన సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌గారు కలకత్తానుండి విమానంలో యీ మధ్యాహ్నము యిక్కడికి వచ్చారు.

నార్వేకోస్తాజిల్లాపూర్తిగా ఖాళీచేసే ప్రయత్నం

దండయాత్రభీతిచే నాజీల ముందుజాగ్రత్త

స్టాకోము, మే 27:—

నాజీలు దండయాత్రభీతిచే ముందు జాగ్రత్తకొరకు నార్వేకోస్తా జిల్లాలోని వారందరిని పూర్తిగా ఖాళీచేయుటానికి ఏర్పాట్లు సిద్ధపరచియున్నారని యిక్కడ వార్తలు తెలిసెను.

వారందరిని తూర్పునార్వేలో యేయే ప్రాంతములందు ఉంచుటానికి తగు అవకాశాలున్నవో పరిశీలింపబడుచున్నది.

ఫాసిస్టుపార్టీశుద్ధి

పనికిరానివాళ్లను తొలగించు నిర్ణయము

రోము, మే 27:—

ఫాసిస్టుపార్టీలో పనికిరానివారిని తొలగించి పార్టీని మరొకతూరి శుద్ధిచేయుటకు పార్టీ కార్యవర్గము, ముసోలినీగారి అధ్యక్షతను సమావేశమై నిశ్చయించెను. పార్టీ సభ్యులుగా నుండేగౌరవానికి అనర్హులగువారందరిని తొలగించుటకు సభవారు నిశ్చయించారు. ఫాసిజం సిద్ధాంతములను కాపాడి, ఆ మార్గములందు ఇటలీ ప్రజలకు రాజకీయ విజ్ఞానము అలవరచుట యీ పార్టీయొక్క ప్రధానోద్దేశ్యమని సభవారు ఏకగ్రీవముగా ప్రకటించిరి.

బై-ఎలెక్షనుల విషయమై రాజీ

ప్రభుత్వ అభ్యర్థులను ప్రతిఘటింపకుండుటకు నిర్ణయము

బ్రిటిష్ లేబరుపార్టీసభ తీర్మానములు

లండన్, మే 27:—

ఎన్నికలవిషయమై బ్రిటనులో వివిధ పార్టీలవారును గావించుకొన్న ఒడంబడికను నుండుగూడ అనుసరించు నిర్ణయమును నేడు లేబర్‌పార్టీసభవారు స్థిరపరచిరి. ఇందు విషయమై ఉత్తేజకరమగు చర్చ జరిగెను.

హెర్బర్టు మారిసన్‌గారి ఉద్బోధము

బై-ఎలెక్షనుల విషయమునను, ఒడంబడికను అనుసరించు విషయమునను లేబర్‌పార్టీ కార్యవర్గమువారు తయారుచేసిన తీర్మానమును హోంసెక్రటరీ హెర్బర్టు మారిసన్‌గారు ప్రతిపాదించుచు నిట్లు చెప్పిరి:—

మనము ప్రభుత్వములో నొక అంగముగా నున్నాము. కనుక ప్రభుత్వమువారు నిలుపబెట్టిన అభ్యర్థుల విజయమునకు మనము తోడ్పడెదము. ఇండిపెండెంటు సభ్యులనెన్నుకొనుటవలన పార్లమెంటరీ యంత్రమునకు బలము చేకూరదు. అయ్యది తారుమారై బలహీనమైపోవును. ప్రభుత్వమువారు నిలుపబెట్టిన అభ్యర్థుల విజయమున కెట్టిచర్య గైకొనుట విశేషమని మనము తలతుమో అట్టి చర్య గైకొనవలెనని మేము నూచించుచున్నాము. కొన్ని ప్రత్యేక సందర్భములలో మనము జోక్యము కల్పించుకొనుమని మనము చెప్పిన చెప్పవచ్చును. లేబర్ పక్షమునకు చెందని అభ్యర్థికి స్థానిక లేబర్‌పార్టీ తప్పక తోడ్పడవలెనని కార్యవర్గమువారు బలవంతపెట్టునవకాశము లేదు. కార్మికులకు ప్రతికూలురగు అభ్యర్థులకు తప్పక వోట్లివ్వవలెనని మేము లేబర్ పార్టీ నియోజకవర్గములనెన్నడు కోరము.

తీర్మానమునకు ప్రతిఘటన

నార్తాంప్టను నియోజకవర్గమునకు లేబర్ పార్టీ ప్రతినిధిగా నిలువనున్న ఆర్. డి. పేజెట్‌గారు తీర్మానమునకు ప్రతికూలముగ మాట్లాడిరి. తీర్మానమును మరల కార్యవర్గమువారికి పంపవలెనని ఆయన కోరెను. సోషలిస్టు అభ్యర్థులను నిలుపుచో వోటర్లు వారికి వోట్లిత్తురని ఆయన చెప్పెను.

ఉపద్రవకరమగు తీర్మానము

సోషలిస్టుకార్యక్రమముపైఇండిపెండెంటు అభ్యర్థులుఅనేకస్థానములనుగెలుచుచుండగా, నియోజకవర్గములయందలి మన వారు చూచుచు నూరకుండరు' అని మరియొక ప్రతినిధి ప్రకటించెను.

తీర్మానము మహోపద్రవకరమైనదని పార్లమెంటు సభ్యుడగు అనూరిన్ బేవిన్‌గారు చెప్పిరి.

మారిసన్‌గారి ప్రత్యుత్తరము

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు హెర్బర్టు మారిసన్‌గారిట్లు చెప్పిరి:—

యుద్ధము జరుగుచున్నదను విషయమును ప్రతినిధులు మరచిరా యను సంశయము ఈ ఉపన్యాసములు వినుచున్న సమయమున నాకు కలిగెను. (ప్రతినిధులు అడ్డువచ్చి బిగ్గరగా కేకలువేసిరి.) ప్రస్తుత ప్రభుత్వములో మనము పాల్గొనని రాకరించుచో రాజకీయముగా భీరుత్వము చూపినవారమగుదుము. ప్రభుత్వములో మనము చేరియుండి, ప్రభుత్వమునకు ప్రతికూలముగా నిలుచు అభ్యర్థులకు మనము వోట్లివ్వరాదు. ఇతర రాజకీయ పక్షములన్న ప్రభుత్వములో ప్రవేశించుటకు మనమెన్నడు పేగిరపడియుండలేదు. యుద్ధములో విజయము చేకూరుట కదియొకసాధనముగా నుండునని నమ్ముటచేతనే మనము యితర పార్టీలుకల ప్రభుత్వములో చేరితిమి. యుద్ధములో విజయము కలిగినప్పుడే లేబర్, సోషలిస్టు ఉద్యమము లభివృద్ధియగునని నమ్ముట చేతనే మనము ప్రభుత్వములో చేరితిమి."

ప్రతిపాదనమును కార్యవర్గమువారి విచారణకుగాను తిరిగి పంపవలెనను తీర్మానము ఓడిపోయెను.

సాంఘికభద్రతకు సమగ్ర ప్రణాళిక

కుటుంబ అలవెన్సులను ప్రతిఘటించు సవరణ 'కార్డు వోటు' ద్వారా 17,18,000 కు 8,90,000 వోట్లచే వీగిపోయిన మీదట సాంఘిక భద్రతకై కార్యవర్గమువారు సూచించిన సమగ్ర సామాజిక ప్రణాళిక నామోదించుచు సభవారు తీర్మానము గావించిరి.

కుటుంబ అలవెన్సుల విషయమై కార్యవర్గమువారు తయారుచేసిన తీర్మానములో జాతీయ మెడికల్ సర్వీసు నేర్పరుచుటకును, యుద్ధములో మరణించిన లేక అశక్తులైనవారి ఆశ్రితులకు ప్రభుత్వఖజానానుండి తగు విధముగా సహాయము చేయుటకును ఏర్పాటు కలదు.

పిల్లలు పాఠశాలలను వదలువయస్సు

"బాలురు పాఠశాల వదలు వయస్సును యుద్ధసమాప్తిసమయమున 15 సంవత్సరములకును, మూడు సంవత్సరములలోపుగా 16 సంవత్సరములకును హెచ్చింపవలెను. 11 సం॥ వయస్సుకుపైబడిన బాలురందరికిని ఒకేనియమములు, వసతికై ఒకే విధమైన సౌకర్యములు, ఒకే ఉపాధ్యాయులు నుండవలెను" అను తీర్మానమును సభవారు ఆమోదించిరి.

పింఛనులహెచ్చింపు

ముసలివారికిని, అశక్తులైనవారికిని పింఛనులు హెచ్చింపవలెననికూడ సభవారు తీర్మానించిరి.

రహదారిల విషయమై కార్మికపక్షం సూచన

లండను, మే 26:—

బ్రిటిష్‌కార్మికపక్ష మహాసభా సమావేశమునందు రెండవనాటి సభలో మంగళవారమునాడు యీ క్రింది తీర్మానము ఆమోదింపబడెను.

రోడ్లు, రైలురోడ్లు కాల్వలు వగైరా రహదారి రవాణామార్గము లన్నియు ప్రభుత్వమువారి సొంతమై యుండవలెను.

యుద్ధానంతరం ఒక నిర్ణీత కార్యక్రమము లేకుండా పోటాపోటీగా సంఘములోని వారందరూ వ్యవహరించునట్టి పద్ధతి తిరిగి అమలులోనికి రాకూడదు- అనే తీర్మానము కూడా సభలో ఆమోదింపబడెను.

దేశములోని యుద్ధపరిశ్రమల నన్నింటిని గవర్నమెంటువశ మొనర్చుకోబడునట్లుగా మంత్రివర్గములోని కార్మికపక్షమువారు ఒత్తిడిచేయవలెను. అందుకు గవర్నమెంటు సమ్మతించనియెడల, కార్మికపక్షమువారు తమ యిష్టానుసారం ప్రవర్తించుటకు స్వాతంత్ర్యమును కలిగియుండవలెను అనే తీర్మానము సభలో అత్యధికసంఖ్యాకులచే నిరాకరింపబడెను.

నైఋతి పసిఫిక్‌లో జపాను బలం చేర్చుకొనుట

త్వరలోనే వెద్దదాడి ప్రారంభం కావచ్చును

ఫిలిప్పయినులలో ఇంకా ప్రతిఘటన సాగుచున్నది

లండను, మే 27:—

ఆస్ట్రేలియాలో మిత్రమండలి ప్రధాన కార్యాలయంవారు బుధవారం ఉదయం ఇట్లు ప్రకటించిరి:—

న్యూగినీ: గస్సీ తిరుగుచుండిన మన విమానములను 16 జపాను జీరోవిమానములు ఎదిరించినవి. చురుకుగా జరిగిన పోరాటంలో మూడు జపానువిమానములు నాశన మొనర్చబడినవి. మన ఫైటరు ఒకటి నష్టమయినది

పోర్టు మోర్స్‌బీ:—మూడు శత్రు గాలి ఓడలు సోమవారంరాత్రి ఒకవిమానాశ్రయం దగ్గర బాంబులను వేసినవి. నష్టమేమీ కలగలేదు. మనఫిరంగులు కాల్చినమండ్లు ఒక శత్రు గాలిఓడకు తగిలినవి. అది పడిపోవుచున్నట్లుగపడెను. నిన్నరాత్రి రెండు జపాను గాలిఓడలు మరల వ్యర్థంగా దాడి జరిపినవి.

జపాను విమాన సమీకరణ

సిడ్నీ, మే 27:—

న్యూగినీలో మిత్రమండలి విమానములు ప్రస్తుతానికైనా పైచేయికలిగినట్లు కనిపించినను, జపానువారు ఊరకుండుటకుకారణము వారు ఫైటర్లను, బాంబర్లను ముఖ్యంగా ఫైటర్లను ఎక్కువగా చేర్చుకొనుచున్నారని భావించవలెను. వచ్చే కొద్దివారాలలోనే, లేక అంతకంటె ముందుగానే జపానువారు అత్యుగ్రమైన దాడి ప్రారంభింపవచ్చును.

క్రొత్త జపాను ఫైటరు

ఈ రంగమున కొత్తరకం జపానుఫైటరు అగపించినదని ఇక్కడికి వార్తలు వచ్చినవి. పూర్వపురకంవాటికన్న ఇవి ఎక్కువత్వరగా ఎగురును. ఎక్కువగా ఫిరంగులు గలవి పూర్వంవాటికి లేని కవచం వీటి కున్నవి.

ఫిలిప్పయిన్సులో ఇంకా ప్రతిఘటన సాగుచున్నది

వాషింగుటను, మే 27:—

ఫిలిప్పయిన్సులో మిండానోలోను, లూజానులోనుకూడా వేయినుంది సైనికులు కొండలందు జపానువారిని ఇంకా ఎదిరింపోరాడుచున్నారు. ఈ వార్తను ఇప్పుడు వాషింగ్టనులోనున్న ఫిలిప్పయిన్సు అధ్యక్షుడు క్వెనాను తెలిసెను. మూడువారాలకుగాను ఫిలిప్పయిన్సులో జరుగుచున్న సంగతులనుగురించి ఇదే తొలివార్త.

ఫిలిప్పయిన్సు అంతటా మరణులు లేకుండా లొంగిపోవుటకు జనరలు వెయిను రైటు ఒప్పుకొని, ప్రతిఘటన మానవలసినదని యుద్ధక్షేత్ర నాయకులకు పైర్లుసు చేసినట్లు జపానువారు తెలిపినసంగతిని ఇటీవల యూనైటెడు స్టేట్సు యుద్ధశాఖవారు తమ ప్రకటనలో తెలిపియుండిరి. ఆ విషయం గురించి తమకు అధికారరీత్యా భోగట్టాలేదని యుద్ధశాఖవారు నొక్కి చెప్పిరి. ఇంకా ప్రతిఘటన సాగుచున్నదని క్రేసిజెంటు క్వెజాను తెలుపుచూ, "ఆగ్రహము జెందిన కందిరీగలవలె వారు జపాను దండులను కుట్టుచునే యుండగలరు. జపానువారు వారి ధైర్యాన్ని ఏవిధంగాను భగ్నం చేయలేదు. అని కొలంబియా బ్రాడ్కాస్టింగువారికి చెప్పెను.

విచికి ఇటలీ ఒత్తిడి

పీడ్మాంటులో ఇటాలియను సేనా నివహము

విషీ ప్రభుత్వానికి మసులోని కఠిన లేఖ

లండను, మే 27:—

ఇటలీ సరిహద్దువద్ద నుండి:— ఫ్రాన్సు పక్కననున్న ఇటాలియను రాష్ట్రమైన పీడ్మాంటులో ఇప్పుడు గుమికూర్చబడియున్న క్రొటు ఆల్పయ సేనలను, యుగోస్లావు, గ్రీకు రంగయోధాగ్రేసరులను ఇటలీరాజు వక్టరు ఎమాన్యుయల్ పరిశీలనచేసిన సంగతి ఇక్కడికి వచ్చిన వార్తలో వర్ణింపబడినది.

ఫ్రాన్సునుండి కొన్ని రాజ్యభాగములు ఇటలీకిచెందవలెనని విషీ ప్రభుత్వానికి మసులోనీ రెండో లేఖను మరింత కఠినంగా పంపెనని వార్తలువచ్చిన వెంటనే పైవార్తవచ్చినది. ఆర్లియన్సు దక్షిణమున 100 మైళ్లలోనున్న చాటరరోస్ వద్ద సేనలను పరిశీలించడానికి మార్షలు పెటెయిను రేపు వెళ్లుచున్నాడని ఇవాళ (బుధవారం) ఉదయం విషీ తెలిపినది.

ఇటలీరాజు పర్యటనము గురించిన వర్ణనలో అల్పయిన సేనలు "చాలా" యని తెలిపివారుగాని, ఆరాష్ట్రంలో 3 లక్షలమంది కేంద్రీకరింపబడిరని అంతకుముందు అక్సిసు ప్రోద్బలంక్రింద తెలిపినసంఖ్య ప్రస్తావింపబడలేదు.

ఆదివారంనాడు క్యూనియో పట్టణ పీఠములో సేనలమహాప్రస్తారదృశ్యముతో విక్టర్ ఎమాన్యుయల్ పర్యటనము పరిసమాప్తమయినది. ప్రజలు వెర్రి ఉద్రేకంతో హర్షధ్వనులు చేసిరి. సైనికులపై పుష్పవర్షము కురిపించివారు.

రాజు విక్టర్ ఎమాన్యుయల్ సాక్రీమోకు చేరగానే అతనికి యువరాజు అంబర్టోయున్నూ, గొప్ప ఇటాలియన్ స్టాఫ్ అధికారులున్నూ స్వాగతమిచ్చిరి. వారి రాజు పర్యటనము నందంతటా అతనితోకూడ ఉండిరి. క్యూనియోలోనే గాక, ఆస్పెడాలెట్టి అను చిన్నపట్టణములో కూడ రాజు సేనలను పరిశీలించెను. అక్కడ రెక్రెమెంటల్ పతాక ప్రదానోత్సవమునకు అతడు హాజరయ్యెను.

ఫ్రెంచి నౌకావైమానిక దళాలలో బర్తరపుచర్యలు

విషీప్రభుత్వం తమప్రతికూలురను తొలగించుట

మాస్కో, మే 27:—

ఫ్రెంచి నౌకావైమానిక దళాలలో తమకు ప్రతికూలురగు వారిని విషీప్రభుత్వం బర్తరపుచేసి తొలగిస్తున్నదని అధికారసోవియటు వార్తాసంఘానికి జినివానుండి వచ్చిన వార్త దెలిపెను. ఇప్పటికే అనేక ఆఫీసర్లు తొలగింపబడిరి. ఫ్రాంకో జర్మను యుద్ధవిరామ కమిషనులో ఫ్రాన్సు ప్రతినిధిగా నుండి 1941 సెప్టెంబరులో ఉద్యోగం కోల్పోయిన అడ్మిరలు లెబుక్‌గారి అనుచరులైన నావికాధికారులు చాలామంది యిపుడు తొలగింపబడియున్నారు.

జనరలు వేగాండ్‌గారిని బర్తరపుచేసిన తరువాత వాషింగుటనులో తన ఉద్యోగమునకు రాజీనామానిచ్చిన నౌకా ఫ్రెంచి నౌకాధికారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారని నిందతో యిద్దరు ఆఫీసర్లు బర్తరపు చేయబడిరి. గత వత్సరం జనరలు డీగాల్‌పక్షముతో చేరిన వైమానికోద్యోగి జనరల్ ఓడికట్‌గారి క్రింద పనిచేసిన కొందరు వైమానికోద్యోగులు కూడా తొలగింపబడిరి.

అమెరికాసైన్య సరఫరాధికారి

సమాలోచనలకై బ్రిటనుకువచ్చుట

లండన్, మే 27:—

అమెరికా సైన్య సరఫరాధికారిగారి లెఫ్‌టినెంటు జనరల్ బ్రెహోరన్ బి. సోమర్వీల్లీగారు బ్రిటనుకు విచ్చేశారు. బ్రిటను అమెరికాదేశాల యుద్ధయత్నంగూర్చి వారు బ్రిటిషు అధికారులతో సమాలోచనను జరిపెదరు.

జనరలు సోమర్వీల్లీగారి బృందంతో కూడా బ్రిగేడియరు జనరలు లెరాయిలు లెస్ బ్రిగేడియర్ జనరలు సి. గ్రాస్, బ్రిగేడియరు జనరలు విలియం సి.లీగార్లుకూడా వచ్చారు.

ఈజిప్టు మంత్రివర్గంలో మార్పులు

లండన్, మే 27:—

ఈజిప్టు ప్రధానమంత్రి నహాస్ పాషాగారు తన మంత్రి వర్గంలో మార్పు చేస్తున్నట్లు ప్రకటింపబడుచున్నది. ప్రస్తుత ఆర్థిక మంత్రి మక్రామ్ అబిద్ పాషాగారు రాజీనామా పెట్టియున్నారు. వారిస్థానేకమాల్ సిదిక్ పాషా నియమింపబడుచున్నారు.

లిబియాలో ఆక్సిసుసైన్య విజృంభణ

బ్రిటిషు కవచితదళములు ఎదుర్కొనుచున్నవి

మధ్యధరాప్రాంతమున గొప్పయుద్ధము జరుగునా?

ఉభయపక్షముల సైనిక సమీకరణము

లండను, మే 27:—

ఇటీవలి మాసములందు జెనరలు రోమెలకు సహాయంగా లిబియారంగమున మంచి బలములు చేరినవి. మధ్య ప్రాచ్యమునుండి ఇతర రంగములకు కొంతసేనను పంపినను, బ్రిటిషుసేన ఇప్పుడునిండు బలంతోనున్నదని అనుకొనవచ్చునని రాయిటరు మిలిటరీ విలేఖరి వ్రాయుచున్నాడు.

ఈ విధంగా ఉభయపక్షములు బలపడినందున పెద్దయుద్ధము జరుగగలదని సామాన్యంగా అనుకొనవచ్చును. మధ్యధరాలో అవతలికొసన ఇటలీ ఏమైనా సహకరించునేమో అనుమానంగా ఉన్నది. ఫ్రెంచి సరిహద్దున ఇటాలియను సేనలను సమీకూర్చుటకు టులోని జర్మనుసేనలతోకలసి డోడికానీసునుండి జరుపగల చర్యలకు రక్షణకు పుద్దేశింపబడి యుండవచ్చును. దీనితోపాటు మధ్యధరాలో బ్రిటిషు విమానబలము చాలా హెచ్చినది, నానాటికి హెచ్చువుచున్నదని నిన్న అడ్మిరలు కనింగాం చెప్పినమాట జ్ఞాపకముంచుకొనవలెను

శత్రుసేనలు లిబియాలో కొంత బలంగా ముందుకు సాగినవి. ఉత్తర ప్రాంత బ్రిటిషు స్థావరములపై జర్మను డైవు బాంబర్లు దెబ్బతీసినవి, అనువార్తనుబట్టి శత్రు విజృంభణ ప్రారంభమైనదని అనుకొనవచ్చును. ఈ సవత్సరం తొలిభాగమున కలిగిన నష్టముల భర్తీ చేయుటయేగాక, పూర్వంకంటె బలకొంచెం హెచ్చునట్లుగ రోమెలుసేనానికి సహాయము తగినంత చేరినసంగతి తెలిసియున్నది. అని రాయిటరు మిలిటరీవిలేఖరి వ్రాసెను.

శత్రుసైన్య విజృంభణ

కైయిరో, మే 27:—

బ్రిటిషుసైన్య ప్రధాన కార్యాలయంవారు ప్రత్యేక ప్రకటనలో ఇట్లు తెలిపిరి:—

"రాత్రి గొప్ప శత్రుకవచిత బలము బీర్ హాకీం చుట్టూఉన్న మన స్థానములకు పడమటినుండి దక్షిణంగా నడచినది. ఇవాళ (బుధవారం) జేరువన మన కవచిత బలములు శత్రువును ఎదిరించు చున్నవి. పోరాట వివరములు తెలియలేదు"

అధికార ప్రకటన

ఇవాళటి మామూలు అధికార ప్రకటనయిట్లు తెలిపినది:—

మే 25 రాత్రి మన వెనక ప్రాంతములపైన శత్రు విమానసంచలనము హెచ్చినది. నష్టము లెక్కచేయదగినదిగాదని నిన్న శత్రుసైనిక వాహనములు టాంకులతో సహా కొంతబలంగా తూర్పుగా ముందుకు నడిచినవి. కాని చీకటిపడునప్పటికి మన ప్రధానస్థానములకు చేరలేదు. వుత్తరప్రాంతమున మన అగ్రసైనికులపై డైవుబాంబింగువల్ల, శత్రువుకు అనేకస్టూకా విమానములు నష్టమైనవి.

విమాన చర్యలు

మధ్యప్రాచ్య విమానశాఖ వారిట్లు ప్రకటించిరి:—

"పైరినేకాలో విమానచలనము రాత్రి పగలు హెచ్చినది. మంగళవారం పగలు మన విమానములు టిమిమిలోని శత్రువిమానావతరణ భూమిపై దాడి జరిపి, మారావు ప్రాంతమున శత్రులారీలను బాగా పేల్చివేసినవి. సోమవారం రాత్రి మర్టూబాలోని శత్రు విమానావతరణ భూములపై మరల బాంబులు వేయబడినవి. నేలమీద నుండిన 8 శత్రువిమానములకు నూటిగా దెబ్బతగిలినది డెర్నా-బాంబా మధ్యరస్తాలోని లారీలపైన కూడ దెబ్బతీయబడెను. అదే రాత్రి నముందరి ప్రాంతమున శతఘ్నులు రెండు జర్మను బాంబర్లను కూల్చినవి. మంగళవారంరాత్రి మరల మర్టూబా విమానావతరణ భూములపై మరల దాడి జరుపబడెను. ఇతర బాంబర్లు బెంఘాజీపైకి వెళ్లినవి.

సోమవారం మిట్టమధ్యాహ్నము మొదలు మంగళవారం మిట్టమధ్యాహ్నంవరకు మాల్టాపై జరిగిన శత్రువిమానదాడులలో మనవిమానములు మూడు ఇటాలియను ఫైటర్లనుకూల్చి ఇంకా అనేకములను పాడుచేసినవి.

సోమవారంరాత్రి మన బాంబర్లు మెస్సీనాలోని శత్రుస్థావరములపై దెబ్బతీసినవి. ఈ అన్నిచర్యలకు వెళ్లిన వాటిలో మన విమానములు క్షేమంగా తిరిగి రాలేదు. కాని ఇద్దరు ఫైటరు పైలట్లు క్షేమంగాఉన్నారు."

క్రొత్త జర్మను సేనాని సాహసము

కైయిరోలోని రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

ఇవాళ (బుధవారం) మిత్రమండలిశ్రేణి దక్షిణమున ఎడారిలో కవచితబలముల పెద్ద ఘర్షణతో, ఇటీవల అందోళనాయుతమైన విరామం తర్వాత, లిబియాలో ఆక్సిసు విజృంభణ ప్రారంభమయింది. జర్మను ఆఫ్రికా సైన్యమునకు కొత్త నాయకుడైన లెఫ్టినెంటు జెనరల్ వాల్టరు నేరింగు తన టాంకు సైనికులకు ముందు తెండబాధకలుగగలదనియైనా లెక్కచేయక రాత్రి గొప్ప బలమును ముందుకు పంపెను. వారు రోటండా సెగ్నాలీ, టెంగెడరు మధ్యనున్న ఆక్సిసు శ్రేణికి దక్షిణవైపుండి బయలుదేరిరి. ఆక్సిసు శ్రేణిపై అమాంతం చుట్టుతిరిగి మిత్రమండలి దెబ్బతీయకుండా ఉండుటకు గాను, టెంగెడరును ఆక్సిసువారు ఎడారిలో చాలాదూరమున తాత్కాలికదుర్గంగా నిర్మించుకొనిరి. ఆక్సిసువారిపోటు నెదిరించడానికి ఉత్తరమున, దక్షిణమునకూడ బ్రిటిష్ సేనలు బాగా ఉంచబడినవని ఇవాళరాత్రి ఇక్కడ తెలిపిరి. ఇవాళ ఉదయం బెహ్రా చెంప్రాంతమున ఎవరికి చెందినభూమి ఎక్కువ విశాలంగా ఉండేచోట ఆక్సిసుసేనలు చూశినప్పుడు శత్రువుకొరకు వేచియున్న బ్రిటిషు కవచితడివిజనులు వాటిని ఎదిరించెను. పోరాటవివరములు ఇంకా తెలియలేదు. ప్రస్తుత విజృంభణలో 15-వ, 21-వ జర్మను కవచితడివిజనులు రెండున్నూ వినియోగింపబడుచున్నవో స్పష్టపడలేదు. కాని ఇటాలియను కవచితడివిజనులలో కొంతభాగము పడమటినుండి తూర్పుగా జరిగిన నడకలో ముందు వెళ్లినవని తెలిసినది. దీనినిబట్టి జర్మను ఆఫ్రికాసేనలో కొంతభాగము ఇప్పటికి వెనకఉంచబడినవని ఊహింపవలసియున్నది.

శత్రు సరఫరాల కథ

లిబియాలో ఈదూకుడుకుముందు కొన్ని వారాలనుండి మేసెల ఆఖరున ఆక్సిసువారు విజృంభణప్రారంభింపదలచినట్లు ఇక్కడికిని, జెనరల్ రిచీగారి బ్రిటిషుసామ్రాజ్య మిత్రమండలి ఎనిదవసైన్యమున్న ముందరి ప్రాంతమునకును సాక్ష్యము నానాటికి ఎక్కువగా చేరుచుండెను. వరసగా దెబ్బలుతిని పారైన బెంఘాజీపోర్టులోనికి సరఫరాలు, కొత్త సహాయసేనలు సమకూడుచుండెను. నేలకు ఇంకా దగ్గరకు రాలేని కోస్తానావలనుండి ఫిరంగులు ముందుసుండు సామగ్రి దించుటకు మునిగిపోయిన నావల అడుగుభాగములను కూడ తాత్కాలిక రేవులుగా ఉపయోగించి, తర్వాత లేకపడలవలో మోలలలోనికి చేర్చిరి. క్రీటు, గ్రీసునుండి జంకరు రవాణా విమానముల ద్వారా మరికొంత సరఫరా సహాయసేన చేరినది. బ్రిటిషు విమానములు 20 రవాణా విమానముల జట్టును పట్టుకొని, అందులో 18 ని సముద్రములోనికి కూల్చినను, ఇతరజట్టు అడ్డులేకుండా వెళ్లినవని బోధపడినది ఈ విమానములు కేవలం 50 మాత్రమే అందుబాటులో ఉండెనని అనుకొనుచున్నారు. ఈ విమానములోనే వేయిసార్లు ప్రయాణాలు జరిపియుండగలవు. చాలా సామగ్రిని, సేనను చేర్చియుండునని అనుకొంటున్నారు. డెర్నా, బెంఘాజీ మొదలగు పశ్చిమరేవులపైన, సముద్రంపైన తిరుగుచు ఆక్సిసు రాకపోకలను అరికట్టుచున్న బ్రిటిషు పరిశీలన విమానములకు ఎదురు ఎక్కువై

మధ్యధరాసముద్ర యుద్ధము

అడ్మిరల్ కన్నింగుహాంగారి సమీక్ష

ఆయుధసామగ్రి సమృద్ధిగనున్న శత్రువును జయింపవచ్చుననుసూచన

లండను, మే 26:—

మధ్యధరా సముద్రంలోని బ్రిటిషు నౌకాదళాధిపతిగా పనిచేసిన అడ్మిరలు కన్నింగుహాంగారు ఇంగ్లాండునుండి అమెరికాకు పంపబడుచున్న నౌకాదళ రాయబారవర్గమునకు నాయకత్వము వహించి అమెరికాకు పోవుటకై లండను వచ్చిరి. కన్నింగుహాంగారిట్లు చెప్పిరి:—

శత్రువుకు హానికలిగించడం

1940 సం॥ 1941 సం॥ 1942 సం॥లో మనకు యీ యుద్ధమునందు కలిగిన అనుభవజ్ఞానమునుబట్టి మనము శత్రువుకు మించిన బలం సంపాదించగలము.

మనకు కావలసిన ఆయుధసాధనములు సమృద్ధిగా లేనప్పుడే మనము చాలావరకు నిలువబడగల్గినాము. శత్రువు చాలా నష్టపరచినాము. అట్టి సందర్భంలో మనకు ఆయుధ సాధనములే సమృద్ధిగానున్నయెడల మన మింకను శత్రువును సాధించగలము.

మాల్టా సమీపంగా శత్రువులు తమసామగ్రులను లిబియాకు చేర్చుచుండగా వారి నావలను పెక్కింటిని మనము ముంచివేసితిమి. మాల్టావద్దనూని మనము శత్రువు మీదకు దూకుచుండుటవల్ల అచట మనకు ఆశ్రయము స్థావరములేకుండా చేయవలెనని శత్రువులు మాల్టాపై దాడి నెడలుచున్నారు.

సప్లైలు నిరాఘాటంగ

పంపగలుగుట

ప్రపంచములోని అనేక ప్రాంతాలలో మనము సప్లయిచేయుటకు ఒప్పుకొనియున్న ఆయుధసామగ్రులను నిరాఘాటంగా సప్లయి చేయగల్గుచున్నాము. మధ్యధరాసముద్రములో మన విమానబలము నానాటికి హెచ్చుచున్నది. మనము త్వరలోనే శత్రువును సమానబలముతో యెదిరించగలము.

డైవు బాంబరు విమానాలు ఏకధాటీగా యెక్కువదూరము ప్రయాణం చెయ్యలేవు. కాని అవి చాలా దారుణమైనవని చేయగలవు.

మిలాలానులో నున్న ప్రెంచి నౌకాదళము జర్మనులు వశపరచుకొన్నట్టయితే అది చాలా రుస్సహమైన విషయం. అట్టిది జరుగదని నేను తలంచను.

మూడు ముఖ్యవిషయాలు

మధ్యధరా సముద్రములో శత్రు నావలను నిరోధించడం, ఇటలీని చిక్కులపాలు జేయడం, శత్రువుతో సమానమైన విమాన దళమును మనము అచట సమకూర్చడం ఇవి మూడును ముఖ్యమైన విషయములు.

మధ్యధరాసముద్రాలలో ఇటాలియన నావలు చాలా ధ్వంసంచేయబడెను. 1940 సం॥ అక్టోబరులో కాలాబ్రియాపద్ద ఇటాలియను నౌకాదళమును మనము మెట్లా నెదరగా కొట్టియుంటిమి. అప్పటి నుండి యు ఇటాలియను నావలు సముద్రయుద్ధంలో దిగలేదు. అటుపిమ్మట రాంబో పద్ద మనకు నౌకాజయం కలిగింది. ఇటాలియను బాంబువిమానాలు మొదట్లో చాలా విజృంభించినవి. అవి బాగా గురిచూచి కొట్టగల్గినవైనయెడల మనస్థితి మరొక విధంగా ఉండేది.

"వలంటీర్", "ఇల్లస్ట్రియస్" అను 2 బ్రిటిషు విమాన వాహక నావలు, మధ్యధరా సముద్రంలోకి వచ్చినపిమ్మట, ఇటాలియను నావలు మనలను సమీపించుటకు వెరచినవి.

లిబియాయుద్ధం

లిబియాలో జనరలు నావలుగారి నాయకత్వమున బ్రిటిషు సైన్యాలు విజృంభించిన పిమ్మట ఇటలీయొక్క ప్రతాపము అస్తమించినది.

ఇప్పుడు జర్మను విమానబలం అచట వెలవేసుకున్నది. తూర్పుదేశం చేయగల జర్మను డైవుబాంబరు విమానాలు ఇటలీకి సాయంగావచ్చినవి. జర్మను సాయం చూచుకొని ఇటాలియను నావలు తిరిగి బయలుదేరినవి. బ్రిటిషు నావలు మాలాం గ్రీసుకు పోకుండా 1941 సం॥ మార్చిలోలో కొంత నిరోధించుటకు ఇటాలియను నావలు ప్రయత్నించెను. మటపానువద్ద జరిగిన నౌకాయుద్ధంలో ఇటాలియను నౌకాదళం తిరిగి ఓడింపబడెను. గ్రీసులోను, క్రీటులోను మనకు అపజయం కలిగినది. ఆ మాట నిజమే. కాని అటువంటి అపజయములు తిరిగి కలుగకుండ మనము కట్టుదిట్టము చేయవలెను. మన నౌకాదళబలమునకు తోడ్పాటుగా విమానబలమును చేర్చవలెను.

దూరప్రాచ్యరాజ్యములలో జరుగుచున్న యుద్ధములవల్ల మధ్యప్రాచ్యములలోని మన బలము కొంత అచటకు పంపబడునని నమ్మెదను. అయినప్పటికి అడ్మిరలు సర్ ఫిలిప్పులు గూనాగారు గత మార్చిలోలో ఒక పెద్ద బ్రిటిషు నావల ముఠాను మాల్టాకు నడిపించగల్గెను. తత్రోవలో ఆక్రమించుటకు వచ్చిన శత్రునౌకాదళమును నిర్భంధించునట్లు చేసెను. శత్రువుల పెద్ద యుద్ధనావలను మన చిన్నక్రాయిజర్లు ఎదరింపగల్గెను. ఇది చాలా గొప్పవిజయము.

కర్షక ప్రజా మహాసభ

శిస్తురేట్లు తగ్గవలెనని అధ్యక్షుని కోరిక

కప్పియా, మే 25:—

కర్షక ప్రజామహాసభ నిన్న సాయంకాలం 4-30 కంటికి సమావేశమైనది. అధ్యక్షతవహించిన మాలా నా మానీరుజ్జుమాను ఇస్లామా చాదీగారు (ఎం. ఎల్. ఏ.) ఇట్లు చెప్పిరి.

జమీందారీ పద్ధతి (పర్మనెంటు సెటిల్మెంటు) పూర్తిగా పోవాలి. అది పోయేంతవరకు జమీందారులకు రైతులు చెల్లించే శిస్తురేట్లు తగ్గింపబడవలెను. పంటపండని సంవత్సరాలలో పరదలు కరవులు వచ్చిన సంవత్సరములలో శిస్తులు రెమీమను చేయబడవలెను. గోనువారకు కనీసపువెల స్థిరంగా నిర్ణయింపబడవలెను. బెంగాలు మణుసు 1 కి॥ 10 లు చొ॥ స్థిరంగా నిర్ణయింపబడవలెను. రైతులకు ప్రత్యేకంగా పన్నువిధించండానే ప్రయిమరీచదువును గ్రామాలలో ఉచితంగా నేర్పవలెను.

బెంగాలుప్రధాని ప్రసంగం

బెంగాలు ప్రధానమంత్రి ఫజులుల్ హక్కుగారు సభలో ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

వ్యవసాయదారుల వద్ద ఎడ్యుకేమను పన్నును వసూలుచేయడం నాకు యిష్టములేదు. జమీందారులకు తాలూకాదారులకు వచ్చెడి లాభాయముమీదనే ఆ పన్నును వసూలు చెయ్యవలెను. ఇందుకొరకై ఒక చిత్తుచట్టం కూడా ఇదివరకే తయారుచేయబడెను. కాని యిప్పుడు యీ యుద్ధసమయంలో ఆ బిల్లును నిర్వర్తించుటకై అసెంబ్లీని సమావేశపరచజాలనన్నాము.

గోనువార జనపనార వెల విపరీతంగా పడిపోయినయెడల బెంగాలు గవర్నమెంటువారు రైతులకు తోడ్పడుటకై తగినవీర్పాట్లు చేస్తారు. కనీసపు ధరను నిర్ణయిస్తాము.

ఈ సభ జయప్రదంగా జరుగవలెనని కోరుచు సింధుప్రధాని అల్లాబక్షుగారు తమ సందేశమును పంపిరి.

తీర్మానం

పిమ్మట ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడెను.

భారతదేశానికి సంపూర్ణమైన ఆర్థిక రాజకీయ సాంఘిక స్వాతంత్ర్యము కావాలి, కార్మిక కర్షకులు తద్వారా, ఉద్ధరింపబడవలెను, దేశరక్షణ శాఖాధికార బాధ్యతి భారతీయుల వశ మొనర్చబడవలెను. ఎందుకన్నగా, భారతదేశపు తూర్పుసరిహద్దుల వద్ద శత్రువు దండెత్తుటకు సిద్ధముగానున్నాడు, అను తీర్మానము సభలో ఆమోదింపబడెను.

సమ్యనులు, వైనావారు శత్రువును ధైర్యంగా ఎదిరించి పోరాడుచున్నందుకు వారిని యీ సభవారు అభినందించుచున్నారు.

భారతదేశముయొక్క భవిష్యద్రాజ్యాంగ విధానమునుగూర్చి యిప్పుడు వ్యర్థవివాదములను చేయరాదు. కనుక, యిప్పుడు రాష్ట్రములకుమాత్రము సంపూర్ణాధికారము కొనసంగి కేంద్రప్రభుత్వమునకు యివ్వబడే అధికారములుగాక పరిశిష్టాధికారముల నన్నింటిని రాష్ట్రముల కీయవలెను. ఈస్వతంత్ర రాష్ట్రములన్నియు, ఒక భారతీయ సమాఖ్యగా నేర్పడవలెను. ఈవిధంగా చెయ్యవలనే భవిష్యద్భారత రాజ్యాంగ విధానమునుగూర్చినవివాదములు కలుగకుండా నివారించవచ్చును. ఈతీర్మానంకూడా సభలో చిన్న ఆమోదింపబడెను.

ఉద్యోగ నియామకాలు

మద్రాసు, మే 27:—

శ్రీ పి. వెంకట్రామయ్య, అసిస్టెంటు ఇంజనీరు (ఎలెక్ట్రికల్)కు మూడు మాసములు సెలవు ఇవ్వబడెను.

శ్రీ టి. నారాయణరావు, జూనియర్ ఇంజనీరు అసిస్టెంటు ఇంజనీరు (ఎలెక్ట్రికల్)గ నియమించబడిరి.

ఇ. ఎం. గాన్ ఐ. సి. ఎస్. రెవెన్యూ బోర్డు ఆక్టింగ్ ఛర్మన్ మొబరు ఆపదలోనే కొండి ఫుల్ టైం లయిజన్ ఆఫీసరుగ ఉంచురు.

జె. బి. బ్రౌన్ ఐ. సి. ఎస్. గారు రెవెన్యూబోర్డు నాల్వవ మెంబరుగను, కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ సెపరేట్ రెవెన్యూ, కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్‌గను వ్యవహరించుదురు.

కెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ వి. హనుమంత రావుగారు మూడుమాసములు సెలవు ఒసంగబడిరి.

మద్రాసు గవర్నరు

ఊటీ, మే 26:—

మద్రాసునుంచి నిన్న కొచ్చిన్ పోయిన గవర్నరుగారు ఇవాళ ఊటీ వచ్చిరి.

నదీతీరముల రక్షణ

సవరణ బిల్లు ప్రకటన

మద్రాసు, మే 27:—

ప్రజాభిప్రాయమునకై మద్రాసు నదీతీరరక్షణ సవరణబిల్లును ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

'మద్రాసు రివర్సు కానర్వేన్సీ యాక్టు 17 వ సెక్షను కన్సర్వేటరుకు నదుల ఒడ్డులను కొట్టివేయకుండ కాపాడు సందర్భమున అధికార మిచ్చుచున్నది. అట్టి చర్యలలో ప్రైవేటు ఓనర్ల భూములపైకి రాగూడదని కోర్టుల నిర్ణయములున్నవి. అందువల్ల నట్టి ప్రజాసముదాయము యొక్క గాని, లేక ప్రైవేటు భూములపైకిగాని, నదుల ఒడ్డులను ప్రవాహగమనము కొట్టివేయకుండను నదీతీరముల రక్షించుటకును ప్రైవేటుగాని పబ్లిక్ అయినగాని భూములలో అతడు ప్రవేశించుటకు ఈసవరణ అధికార మిచ్చుచున్నది. నాల్గవక్లాజు ఈ అధికార మొసంగుచున్నది.

11, 13, సెక్షన్లను, సవరించుటకు నదీతీరములపై దర్శ్చ, మొదలగువాటిని నాటుటకు అనువగునట్లు బిల్లు ఉద్దేశ్యము. ఇందులకు ఆక్షేపణలు జూలై 27 వ తేదీలోగా పబ్లికుపర్కు డిపార్టుమెంటు సెక్రటరీకి దాఖలుచేసుకొనవచ్చును.

వైస్ - చాన్సలరకు అవసరాధికారాలు

మదరాసు, మే 27:—

అత్యవసరపరిస్థితి ఏర్పడినపుడు వైస్ ఛాన్సలర్ స్వతంత్రముగ ముందు వ్యవహరించుటకు, తదుపరి గవర్నరు ఖాయపరచుటకు అనువుగ మద్రాసు యూనివర్సిటీ యాక్టుకు సవరించుటకు బిల్లునకు గవర్నరు సమ్మతినిచ్చిరి. ఇది 1942 ఏప్రిలు 15 వ తేదీ నుంచి అమలునకు వచ్చును.

గుడివాడ ప్రాంతమున రెండెడ్లబండి రైలు డీకొనుట

మద్రాసు, మే 27:—

నిన్నరాత్రి 7½ గంటలకు గుడివాడ, మోటూరు స్టేషన్ల మధ్య ఒక లెవెల్ క్రాసింగ్ దగ్గర బండిపోలు రైలుకు తగిలి బండి తుక్కుతుక్కు అయినది. అక్కడకూర్చున్న గేటువాని భార్యకు దెబ్బతగిలి మరణించెను. బండిలోలువానికి, గేటువాని భార్యకు గాయములు తగిలెను. వాళ్లను చికిత్సకు గుడివాడ కొనిపోయిరని తెలియుచున్నది.

మెడికల్ ఆఫీసర్ల డెప్యుటేషను

మద్రాసు, మే 27:—

అడ్వైజరు ఆస్టిన్ (పబ్లిక్ హెల్త్) గారి పద్దకు ఆనరరీ మెడికల్ ఆఫీసర్లు అసోసియేషనువారు నేడు డెప్యుటేషను వెళ్లిరి. డా॥ సి. ఆర్. కృష్ణస్వామి, డా॥ ఎస్. కె. మీనన్, డా॥ కె. సి. నంబియార్ గారలిందుగలరు. డిప్లమో హోల్డర్లకు డిగ్రీ హోల్డర్లకు వివక్షత చూపవద్దనీ, తగిన భృతిని వైద్యులకు నివ్వవలెనని వారు విన్నవించుకొనిరి.

జేబుదొంగకు శిక్ష

మునుస్వామిపాట్టార్ గత ఏప్రిలు 30వ తేదీన సెంట్రల్ స్టేషనులో జేబుదొంగతనం చేయుయండగ పట్టుపడినందులకు మేజస్ట్రేటు 18 మాసములశిక్షను, రెండేండ్లు అతని ఉనికిని తెలుపుచుండవలెననియు శిక్ష విధించిరి.

దొంగలకు శిక్ష

ఒక గిడ్డంగిలో ఆకాశఅద్దాలు తొలగించి కాపర్ ట్యూబింగ్సు ఫుట్‌రూల్సు, పెయింట్ దొంగలించి నందులకు మునుస్వామి, పైలన్ అను జార్జిటౌన్ వాస్తవ్యులకు రెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుచే చెరి ఆరుమాసముల కఠినశిక్ష విధించబడిరి.

దొంగతనముచేసిన దాసన్ అనువానిని దొంగతనపు సొరమునకు సెంట్రల్ స్టేషను పోలీసువారు అరెస్టుచేసిరి.

హద్దుమీరి పడచినవారు

బేసిన్‌బ్రిడ్జి, పెరంబూరు రైల్వేస్టేషన్లలో హద్దుమీరి నడచినవారిని వండించుటకు 15 మందిని అరెస్టుచేసిరి.

బాలుని దుర్మరణం

నేడు నారాయణన్ అను పదేండ్ల బాలుడు మైలాపూర్ లచ్‌ప్రాంతమున ఒక చెరువులో పడి పైకితీయబడెను గాని బిగతీవు డయ్యెను.

రాకపోకలు

మే 28:—

శ్రీ. ఎస్. వి. రామమూర్తి, వి. ఎస్. కుడ్వాగారలు రాత్రి ఉదకమండలం వెళ్లిరి.

ఐకమత్య మేర్పడిన స్వరాజ్యం పొందగలము

గాంధినాయకత్వము ననుసరింపవలెనను ఉద్బోధ

నెల్లూరులో శ్రీ ప్రకాశంగారి ప్రసంగం

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మే 23:—

నేటి సాయంత్రం తిప్పరాజువారి సత్రం వద్ద జరిగినసభలో శ్రీ టంగుటూరు ప్రకాశము పంతులుగారు రుపన్యసించిరి. ఈ సభకు ముత్తరాజు గోపాలరావుగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ ప్రకాశంగారి ప్రసంగం

శ్రీ ప్రకాశంపంతులుగారు రుపన్యసించుచు యిట్లు చెప్పిరి. మన జాతీయసమరము 22 సంవత్సరముల క్రితము ప్రారంభమై మహాత్మాగాంధిగారి యాజమాన్యమున జరుగుచున్నది. మన దేశములో ఏడులక్షల గ్రామములకలవు. అన్నింటిలోను గాంధిగారు చెప్పినట్లే ప్రజలందరు అనుసరించుచున్నారు. మన దేశములో ప్రస్తుతము జరుగుచున్నట్టి జాతీయ అహింసాసమరము ప్రపంచములో ఎచ్చట వెతకినను కనపడదు. కాని మనలో కొందరు అధికారములకు ఆశించి, భిన్నాభిప్రాయములు ప్రకటించుచు అప్పుడప్పుడు తప్పుమార్గమును అనుసరించుటచేతనే మనకు ఇంతవరకు స్వరాజ్యము రాకయున్నది.

క్రిష్ణురాయబారాల పరమార్థము

క్రిప్సుగారు మన దేశమునకు స్వరాజ్యము యిచ్చుటకు రాలేదు. మనలోనున్న గందరగోళమును చక్కపెట్టుకొనుటకై వచ్చిరి. పరితో సంప్రదించుటకు అనేకులు కుతూహలము కల్గి, తమ అభిప్రాయములను వెల్లడించిరి. కాని లాభములేకపోయినది. వీరు వచ్చియున్నప్పుడే అమెరికానుండి, రూజవెల్టుగారి ప్రతినిధి, జాన్‌సన్‌గారు వచ్చి కూడి మన వారితో సంప్రదింపులు జరిపిరి. వీరలకు పూర్వము చైనాదేశమునుండి చాంగ్‌కైషెక్‌గారు వచ్చి, చైనాపట్ల మన దేశము వారు సానుభూతి చూపవలెననియు, సహాయము చేయవలయుననియు కోరిరి. అప్పుడు మన గవర్నమెంటువారు, బర్మా రోడ్డుకు అపాయము కల్గినయెడ అస్సాం రాష్ట్రములోనుండి నూతన రోడ్డుమార్గము కల్పించి సహాయము చేతుమని వాగ్దానమొనర్చియుండిరి. అందుచే బర్మా యుద్ధము ముగిసినపిమ్మట అస్సాంరాష్ట్రములో చిన్న చిన్న గ్రామాలపై జపాన్‌వారు బాంబులు వేయుచున్నారు. వీటి నన్నింటి చూచి శ్రీ గాంధిగారు తమ హరిజన పత్రికలో బ్రిటిష్‌వారు మన దేశమును విడిచిపోయిన యెడ, మనకు యెట్టి ఆపద కల్గదని తెల్పుచున్నారు.

కనుక మనమందరము ఐకమత్యము కల్గి అభిప్రాయ భేదములను విడిచి, కాంగ్రెసువారి కార్యవిధానాన్ని అనుసరించిన యెడ మనకు అనతికాలములోనే స్వరాజ్యము రాగలదనియు, భిన్నాభిప్రాయులై వర్తించినవారు తగిన ఫలమును అనుభవింతురనియు" నుడివిరి.

పిమ్మట అగ్రాసనాధిపతిగారి కడపటి మాటలతో సభ ముగింపబడెను.

చెన్నపట్టణమున గౌరవ రాజధాని మేజిస్ట్రేట్లు

మదరాసు, మే 27:—

చెన్నపట్టణమున యీ క్రిందివారు గౌరవ రాజధాని మేజిస్ట్రేట్లుగా నియమింపబడిరి. పాకీయు హాజీ మహ్మద్ అబ్దుల్ సకూరు ఉస్మాని సాహెబు శ్రీ యు తు లు యం. అప్పాడురై పిళ్ల యన్. టి. పాల్డానో టి. జి. దామోదర మొదల్యారు టి. రంగనాథ మెహతా శ్రీమతి నాగమణి కళ్యాణ సుందరం, శ్రీమతి మీనాంబాళ్ శివరాజ్ టి. జి. లోగనాథన్, నాజి ముద్దీన్ హుసేన్ సాహెబు, శ్రీమతి ఆనందాబాయి యం. శ్రీనివాస మొదల్యారు యం. పి. ఏ. తంబి జెతాలాలు పెనక్జి కే. వెంకటపతి నాయుడు, వి, యస్. సుబ్రహ్మణ్యం. ఏ. పార్థసారథి నాయకరు, కే. ఓ. ఆంతోని జే. ఏ. భగత్ యం. రామానుజరావునాయుడు, పి. వి. శ్రీనివాస అయ్యంగార్లు.

మద్రాసు విశ్వవిద్యాలయ పరీక్షాఫలితములు

కోయంబుత్తూరు, మే 27:—

మద్రాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషను, ఇంటర్మీడియేటు, బి. ఏ., బిఏ. (ఆనర్సు) యం. ఏ. బ్రాంచి I, II. ఓరియంటలు టైటిలు-శిరోమణి, బి. ఓ. యల్ పార్టులు I, III, సర్టిఫికెట్ ఆఫ్ ప్రొఫిషెన్సీ, విద్వాన్ 7వడి పరీక్ష ఫలితములు జూను 1 వ తేదీ సోమవారం పత్రికలందు ప్రచురించునటుల రిజిస్ట్రారుగారు తెలుపుచున్నారు.

గ్రంథవిమర్శ

విల్ వార్ కమ్ టు ఇండియా?

(ఆంగ్ల గ్రంథము)

"భారతదేశమునకు యుద్ధము వచ్చునా?"

కర్త:—ఎన్. జి. జోగ్‌గారు, రైట్ ఆనరబుల్, ఎం. ఆర్. జయకరుగారి తొలి పలుకులతో వెలువడినది. న్యూబుక్ కంపెనీ కితాబ్‌మహల్, వోర్క్ లీరోడ్ బొంబాయి, వెల రు 3-0-0 లు.

"బొంబాయి క్రానికిల్" పత్రికలో ప్రకటింపబడిన వ్యాసము లిట్లు గ్రంథస్థము చేయబడినవి. ప్రస్తుత ప్రపంచ యుద్ధమును పరించిన విపులచరిత్ర ఇందుగానరాదు. రెండేండ్లవరకు జరిగిన యుద్ధమందలి ప్రధాన వాక్యములను సవిమర్శముగ గ్రంథకర్తగారు ఇందు క్రోడీకరించిరి. అంతర్జాతీయ సమస్యలను చక్కగ హృదయంగమ మొనరించుకొనిరి. యుద్ధాంగణమునకు దూరస్థులై, కేవలము మన దేశమున లభించిన యుద్ధవార్తలపై కన్నుంచి వారిందలి వ్యాసములను వ్రాసిరి. ప్రాన్సుపతనము, యూరపులోని చిన్న రాజ్యములపై హిట్లరు సాగించిన దండయాత్ర, ఆతని రష్యాదండయాత్ర మున్నగు యుద్ధాంశము లిందు పరిశీలింపబడినవి. పాశ్చాత్య రాజనీతినడచు తెరగుపై సృష్టి నిలిపికొన్ని కొన్ని యుద్ధ సంఘటనములనుతీంచి గ్రంథకర్తగారు తెలిపిన జోస్యము ఫలించినది. భారతీయు లయ్యు, ఆంగ్లభాష యందు వారు అద్భుతపరిజ్ఞానము నందిరనుటకు ప్రస్తుత గ్రంథము తార్కాణము.

ప్రస్తుత ప్రపంచయుద్ధముగురించి వెలువడిన గ్రంథములలో మొదటిదిదియే.

సంఘటనము ముగిసినపిదప వ్రాయబడిన చరిత్రమునకును, సంఘటనము జరుగుచుండగనే వ్రాయబడిన చరిత్రమునకును వ్యత్యాసముండును, దినదినము పద్ధతులను అంశములను మారుచుండును. అనుకూలప్రచారమునకు రీలసుదైనికవార్తలే యాధారములై యుండ, పూర్వోక్తమైన యిబ్బందు లేకుండ్కానినను గ్రంథకర్తగారు తమకర్తవ్యమును ఎంతో కౌశలముతో నిర్వహించిరి. సమకాల చరిత్రాంశములను పరిశీలించువారికి సీరిగ్రంథము మార్గదర్శకము కాగలదు.

యుద్ధారంభమున ఇంగ్లాండులో నుండి నిష్కర్షంపు పరిస్థితులను గమనించిన ఎమ్. ఆర్. జయకరుగారు గ్రంథము నకు పీఠిక వ్రాయుట ముదావహము.

భారత భూమికీయుద్ధము వచ్చునాయని గ్రంథకర్తగారు వేసిన ప్రశ్నకు నేడు ప్రత్యుత్తర మొసగబడినది. యుద్ధము వచ్చినదేయని చెప్పవచ్చునుగదా. యుద్ధాంశములను సింహావలోకన మొనరించుపట్ల ప్రస్తుత గ్రంథ మెంతేని ఉపకరించును.

దొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, మే 27:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు మళ్లీ చాలా మందంగా నుండి చేరం అతికొద్దిగా జరిగెను. గిల్టుఎడ్జీలు 1/16 భాగం తగ్గెను. రైలుపట్టాల వాటాలు మొదట అస్థిరంగా నుండి తరువాత స్థిరపడెను. పెట్రోలియం కొద్దిగా గిరాకి కల్గి కొంత పెరిగెను. నూనెవాటాల వెలలు మందంగా నుండెను. వాల్‌స్ట్రీటు వ్యాపార వివరాలు తెలియలేదు.

పార్వతీపురమునకు న్యూస్ వెండరు కావాలి

పార్వతీపురము మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్రదిన, నచిత్ర వార, భారతీమాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావాలి. రూ 200/- ధరావత్తు చెల్లించ గల్గి పత్రికావ్యాపారమునందు అనుభవం కలవారే దరఖాస్తులు పంపాలి.

మేనేజరు,

ఆంధ్రపత్రిక.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

లండను, మే 27:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
నాయిబా	23-1/2	23-1/2
బొన్సుబార్ బంగారు బా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, మే 27:—

	కడపటిధర	నేటిధర
రూపాయలవత్రములు	3½% బా 61½	61½
కాన్సోల్సు	2½% 82-15/16	82-13/16
కన్వర్షనులోను	3½ 107-1/16	107-1/16
యుద్ధవత్రములు	3½ 104-7/16	104-15/16
డిఫెన్సులోను	4% 114-13/16	114-13/16
నేషనల్ బాండ్సు	4% 114-1/4	114-1/4
వార్షిక బ్యాంకు	బి. ఎ. & సి. 6-3/8	6-3/8
ఈస్టరను బ్యాంకు	బా 3-7/8	3-7/8
హాంగ్‌కాంగ్ షాంగ్‌హాయ్ బ్యాంకు	57/-	58/-
రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా	26/-	26¼

లండను మారకము

లండను, మే 27:—

కంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03½	4.03½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 27.—

	మంగళవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
జూలై	19.08/19.08	18.13/19.14
అక్టోబరు	19.37/19.37	19.41/19.41
డిసెంబరు	19.51/19.51	19.56/19.57
జనవరి	19.57/19.57	19.61/19.61
మార్చి	19.70/19.70	19.75/19.75
మే	19.79/19.79	19.65/19.65
మధ్యధరకము హోజరు	20.63	20 69

July (Highest) 19.21 at 12.28
,, (Lowest) 19.10 at 10.06

న్యూయార్కు మారకం

న్యూయార్కు, మే 27:—

పనకటి ముగింపు నేటిముగింపు

3 టి. న్యూయార్కు లండనుమీద 4.08¾

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, మే 28.—

531 పౌ॥ బా॥ 1-కి ఎప్పు కోస్తాగిడ్డంగులు)		
మీడియప్పు ఆఫీసురకం	34-0-0	34-4-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు లది 1-కి) వెల చెక్కురకం	74-0-0	74-8-0
స్పెల్లర్	76-0-0	77-0-0
పింకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	10-0-9	
ఆనుదినము (మిల్ డిలివరి) ఎప్పు పెల్లరు		
ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	110-0-0	

చక్కెర

బ్యారీ	36-10-9
కాన్పూరు	స్టాకులేదు
ఉయ్యూరు	,,
సామర్లకోట	,,

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 28:—12-30 కలి॥

పసరను 1-కి (టోకుధర)	36-14-0
పసరను 1 కి (చిల్లరధర)	37 0 0
మింటుబార్ గోల్డు తులా॥ 1-కి (రెడి)	48 4-0
గోల్డుమోహరు తులము 1-కి	47-12 0
సీమవెండి తులము 100-కి (రెడి)	81 0 0
వెండి ,, (వాయి)	77-12-0
వెండి తులం 1-కి	0-13-6

మదరాసు ధాన్యపు ధరలు

మదరాసు, మే 28:—

కందిపప్పు (195 పౌ) కొన్నూరు		
,, ,,	16-14-9	17-0-9
కందిపప్పు (అగ్రా) 195	18-0-9	18-2-9
పంజాబు సెనగలు 205	15-6-9	15-8-9
,, సెనగపప్పు 207	18-4-9	18-6-9
హిందుస్థాన్ సెనగలు 200	14-0-9	14-4-9
,, సెనగపప్పు 215	18-6-9	18-8-9
స్థానిక మైదాపిండి 196	24-0-9	24-2-9
పట్టాణీలు (200 పౌ)	13-2-9	13-4-9

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 27:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు మందంగా నుండెను. నగదుశాఖలో కూడా వ్యాపారం మందంగా నుండెను. గిల్టు ఎడ్జీలవెల వెనుకటి కంటె బాగా యుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% 1948/52 95/8, 3% 1949-52 97-12-0 3% 1951/54 96/8, 3% 1963-65 90-12-0 3½% నడ్డి ప్రభుత్వ పత్రములు 91/1, 3½% ఋణము 1947/50 101/5, 4% 1948 101/13 4% ఋణపత్రం 960-70 104/10, 4½% 1955-60 108/2, 5% 1945-55 107/1, 3% 1946 100-8-0.

మిల్లులవాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 316/4, బొంబాయి కలంకారి 1122/8, సెంట్రల్ ఇండియా 342/- సెంచరీ 413/0, కోలాబా 173/-, గోకాక్ 250/-, ఇండియన్ క్లిచింగ్ 162/0, కోహినూర్ 452/-, మోనిక్సు 355, సోలాపూరు 6375/-, సంప్లెక్సు 195/8 స్వదేశీ 395/0, విష్ణుమిల్లు మూడి 1525/-,

మిశ్రమములు

అల్‌కాక్ 472/8, బిలాపూర్ షుగర్ 239/- బొంబాయి, బర్మా 226/0 బొంబాయి బర్మా (కొత్తది) 71/4 బొంబాయి స్టీం 280, బొంబాయి టెలిఫోన్ 132 8-0 బొంబాయిట్రామ్ బొంబాయిబర్మా పెట్రోల్ 1-4-6, సింధియా స్టీం 19/9, కరాచీ పూరు 34-8-0, ఆంధ్రవల్లి 1586/- తాతా పవర్ 1490/-, తాతా హైడ్రో 168/8, తాతా స్టీల్ (డిఫర్డు) 1440/- తాతా (ఆర్డినరి) 280/-, ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 118/-, ఇండియన్ బరక్ అండ్ సన్ల 24/2, బర్మా కార్పొరేషన్ 1-12-0 ఇండియన్ కాపరు 1-14-0 ఎలెక్ట్రిక్ ఇన్మీరు 13/12, బొంబాయినుబర్చను 160/-

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 162/- న్యూ ఇండియా ఇన్సురెన్సు 48-0-0 తాతా స్టీల్ 1-వ ఋణము 140/8
,, 2-వ ఋణము 127/8

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకు 45/8, ఇంపీరియల్ బ్యాంకు క్రొత్తగా చెల్లించినది 1542/8 సగము చెల్లించినది 380/- బ్యాంకు ఆఫ్ ఇండియా 137/12, రిజర్వు బ్యాంకు 108/-

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 27:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలు క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	జూలై-ఆగస్టు	181-8-0
ఎమ్రా	(జూలై)	165-8-0
కింగాల్	జూలై	145-0-0
బ్రోచ్ అత్యధికధర	జూలై-ఆగస్టు	182-4-0
,, అత్యల్పధర	జూలై-ఆగస్టు	176-12-0

దూదిధర నిలుకడతో ప్రారంభమై స్పెక్యులేటివు కొనుగోలువల్ల అభివృద్ధిగాంచి ముగింపువేళకు స్థిరంగా నుండెను.

**బొం

వార్తలు

్యం

ంజ్యాల, మే 25:— ్యార్గ్రామమందలి తన ర్డుఅధ్యక్షులను శ్రీయుత రి గౌరవార్థము శ్రీయుత ్ ఒకవిందు గావించిరి. ం పలువురు విందున కరు (స్వ. వి.)

ణకంచి

16-5-42 తేదీన శ్రీ కొణ ావుగారు ప్రెసిడెంటుగాను, ప్రబ్రహ్మానందానాథ్యులు గారు రి పదిహేనుమంది సభ్యులతో "గ్రామ హిందూసభ" స్థాపింపబడి ందప్రోలు సూర్యనారాయణరావు ఆం. హిం. ప్రధాన కార్యదర్శి) దయచేసిరి. (బ. వి.)

హొసవేట

మే 25:—డివిజనల్ వార్ కమిటీవారి యాజమాన్యమున బళ్లారిజిల్లా కలెక్టరు ధోర గారి అధ్యక్షతక్రింద స్థానిక మునిసిపల్ రీడింగ్ రూం మైదానమునందున ఒక బహిరంగ సభ జరుపబడినది. అందున యుద్ధవిజయము ను గుఱించి పలువురు పలుభాషలయందున ఉపన్యసించిరి. (స్వ. వి.(

నర్సరావుపేట

మే 25:—నరసారావుపేట తాలూకా ఎలిమెంటరి టీచరుమేనేజర్ల సంఘస్థాపనము డి 24-5-42 న చిలకలూరిపేట గ్రామములో నర్సరావుపేట మ్యునిసిపల్ హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ టి. వి. యల్. నరసింహారావు పంతులుగారి అధ్యక్షతక్రింద జరిగినది. శ్రీ కె. లింగయ్యగారు ప్రెసిడెంట్ గాను, శ్రీ వి. పి. అవధానులుగారు వైస్ ప్రెసిడెంట్ గాను, శ్రీ టి. వి. రాఘవులుగారు కార్యదర్శిగాను, శ్రీ జి. వెంకటేశ్వర్లుగారు సహాయకార్యదర్శిగాను, శ్రీ పి. శ్రీరాములుగారు కోశాధికారిగాను, యెన్నుకోబడిరి. (బ. వి.)

గుడివాడ

మే 28:—స్థానిక విజ్ఞానమండలి యాజమాన్యమున పరవిద్యాశ్రమములో శ్రీ కలశపూడి శ్రీ శైలం పంతులుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ మాధవపెద్ది బుచ్చి సుందరరామశాస్త్రిగారు శాస్త్రపఠనము గావించి శ్రోతల తన్మయులనొనర్చిరి. శ్రీ ధూళిపాళ్ల శ్రీరామమూర్తిగారు తాము రచించిన పద్యముల జదివి వినిపించిరి. మండలి అధ్యక్షులను శ్రీ చిట్టాప్రగడ సీతారామాంజనేయులు పంతులుగారు శ్రీ సుందరరామ శాస్త్రిగారికి కొంత ద్రవ్యమును సమర్పించిరి. (స్వ. వి.)

మాచర్ల

గురజాల, మే 24:—

ఇటకు పదునైదు మైళ్లి దూరమందున్న మాచర్లలో వీరపల్నాడు బాలచంద్ర గ్రంథమండలి భవనమున సభ్యులు "మాచర్ల త్రిశ్రేయేమను క్లబ్బు కార్యనిర్వాహక వర్గ సభ్యుడు ఆంధ్ర బాల వీరబృందము—డిబేటింగ్ సొసైటీలకు అధ్యక్షుడును బోర్డు హయ్యరెలిమెంటరీ స్కూలు ప్రథమ తెలుగు పండితులగు శ్రీ. విద్వాన్ కె. రాజయ్యచౌదరిగారికి 21 వ తేదీని సన్మానపత్రమును శాలువ నిచ్చి సత్కరించిరి.

విద్వాన్ కె. రాజయ్యచౌదరిగారియాజమాన్యమున "ఆంధ్రబాల వీరబృందము" వారి చేది బాయ్ ఇండియా బాయ్ స్కౌట్ తెలుగు అనుబంధపు సంపాదకులను గురిజాల రేంజి సీనియర్ ఇన్స్పెక్టరుగారునగు శ్రీ పరిగె వెంకటరమణరావు బి. ఎ. బి. యిడి. గారికి స్వాగతపత్రము సమర్పించబడెను: అల్పాహారములనుగూడ యిచ్చి సత్కరించిరి. (స్వ. వి.)

నరసాపురం

మే 25:— నిన్న సాయంకాలం నరసాపురం చేటుపేరుర్ల సంఘ కార్యాలయమునందు యెన్నికలు శ్రీ డా॥ ఆనంట కామరాజుగారి అధిపత్యమున జరుగబడి యీ దిగువవారు యెన్నుకోబడిరి.

అధ్యక్షులు:— శ్రీ అద్దేపల్లి సర్వేశ్వర్రావు, ఈ పాధ్యక్షులు:— శ్రీ ఘంటా శ్రీరామమూర్తి, ప్ర॥ కార్యదర్శి:—శ్రీ బి. వి. ఎస్. రావుశెట్టి, సం॥ కార్యదర్శి శ్రీ కొమన సత్యనారాయణగార్లు.

వార్లు కార్యదర్శులు:— 1. శ్రీచుండూరి లక్ష్మీనర్సింహం, 2. చుండూరి గంగయ్య, 3. యనమండ్ర నారాయణ, 4. సంకా కృష్ణమూర్తి, 5. మాజేటి సోమేశ్వరరావు, 6. చిలకలపూడి అప్పల రామమూర్తి, 7. మహమ్మదీ మియాసాహెబ్, 8. రాంపల్లి సూర్యనారాయణ, 9. గుడాతుల సూరన్న 10. భాస్కర్ వలీఖాన్, 11 పెడశింగుపరపు రామయ్యగార్లు, యితర మెంబర్లు 17 మంది కార్యనిర్వాహకసంఘ సభ్యులుగా యెన్నుకోబడ్డ పిదప సభ ముగిసెను. (బ. వి)

రేవల్లి

మే 24:—దిండిశివారురిజర్వు ఫారెస్టు బ్లాకు నెం 2 రు లో పిచ్చయ్య వర్మపుర శంకుస్థాపనోత్సవం విధికృతంగాను, అతి వైభవంగాను జరిగినది. ఆ రోజంతయు దీనదలకు విరివిగా అన్నదానమును గావించిరి.

ఇచ్చట కొంతకాలంనుంచి ప్రజావిశ్వాసమును చూరగొని పనిచేయుచున్న జనాబ్ యం. ఎ. రహమాన్ సాహెబ్ గారు (సబ్ డివిజనల్ ఆఫీసరు) ఇచ్చటనుంచి బదిలీ అయినందున వీరి గౌరవార్థం ముస్లిలీగ్ వారు హిందువులను కూడా ఆహ్వానించి కొప్పటీపార్టీ జరిపినారు. (స్వ. వి.)

అమదాలవలస

పాలకొండ 24:—

శ్రీ కొకుళం తాలూకా అమదాలవలస కేంద్ర బాలభటసంఘ ద్వితీయ వార్షికోత్సవము నిన్నటి సాయంకాలము పాఠశాలా భవనమున శ్రీ వర్రుల రామనారాయణరావు, యం. ఎ. బి. యిడిగారి అధ్యక్షతను జరుపబడెను.

శ్రీ కొకుళం తాలూకా కణుసులవలస గ్రామవాస్తవ్యులు, 22 వత్సరములప్రాయం గలిలిపిల్లి, ముత్యాలు అనునామె, 3 వత్సరములు కల తన శిశువుతో సహా నిన్నటి పగలు 10 గంటలకు దూసిస్టీమునన కుత్తర భాగమున రైలుబండిక్రిందబడి మరణించెనని తెలియుచున్నది. (స్వ. వి.)

జగ్గయ్యపేట

మే 24:—జగ్గయ్యపేట యువజన సంఘస్థాపన 10-5-42 తేది జగ్గయ్యపేటలో యువజన సంఘము స్థాపింపబడినది. 23-5-42 తే ఈసంఘ కార్యవర్గ ఎన్నికలు జరిగినవి అధ్యక్షుడు శోభనాద్రిగారు, ఉపాధ్యక్షుడు పాలేపల్లి వెంకటేశ్వర్లుగారు, కార్యదర్శి కట్టమూరి సత్యనారాయణగారు, సహాయ కార్యదర్శి చిరుమామిళ్ళ రంగనాయకులుగారు, కోశాధికారి నకిరికంటి కృష్ణమూర్తిగారు, పరిక్షంగు కమిటీ సభ్యులు మరింగంటి శీతారామానుజాచార్యులుగారు, బోనగిరి శివనారాయణగారు, మాశెట్టి కృష్ణమూర్తిగారు, పద్మనాభుని నారాయణరావుగారు, తుమ్మేపల్లి రామసూర్యప్రకాశరావుగారు, కట్టమూరి రామారావుగారు. (బ. వి.)

ఆదవాని

మే 25:— నిన్న ఆదవాని మునిసిపల్ కౌన్సిలు హాలునందు ఆదవాని పట్టణకాంగ్రెస్ సంఘము హరియాజమాన్యమున శ్రీ ఆలూరి గోవిందదాసు, ఎమ్. ఎల్. ఎ గారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడి, ఉప్పు సత్యాగ్రహము గావించి శ్రోతల తన్మయులనొనర్చిరి. శ్రీ ధూళిపాళ్ల శ్రీరామమూర్తిగారు తాము రచించిన పద్యముల జదివి వినిపించిరి. మండలి అధ్యక్షులను శ్రీ చిట్టాప్రగడ సీతారామాంజనేయులు పంతులుగారు శ్రీ సుందరరామ శాస్త్రిగారికి కొంత ద్రవ్యమును సమర్పించిరి. (స్వ. వి.)

బొంబాయి ఆంధ్ర కార్మికులఇక్కట్లు

సమ్మెలవల్ల వారికి కలిగిన నష్టములు

బొంబాయి, మే 24:—

శ్రీనల్లాబాలచక్రవర్తి నరసింహాచార్యగారు (బి. యె. యల్. యల్. బి. అడ్వకేటు. బొంబాయి) ఇట్లు వ్రాయుచున్నారు:—

బొంబాయిలో తెలుగుపనివాండ్రు ప్రస్తుతము చాలా ఇక్కట్లపాలైరని తెలుపుట కెంతయు విచారించుచున్నాను. ఈమధ్య యుద్ధకలవరమువల్ల భయపడి చాలామంది నగరము వదలిపోయిరి. వాళ్లు ఏమాత్రమైనను కూడబెట్టినసొమ్ము రైలుకర్చులకు సరిపోయినది. మరల తిరిగి వచ్చుటకు త్రాణలేక గ్రామములలో చిక్కిడినవాళ్లు కొందరు. వచ్చిన వాళ్లకుగూడ ఉద్యోగములు మిల్లులలో పోయినవాళ్లు కొందరుగా నున్నారు.

ఆంధ్ర పనివాండ్ర విషయమై తెలుగు దేశ సంఘము తరపునను, లీగలు ఎయిడు పాసయిటి తరపునను కృషి మామూలుగ జరుగుచునే యున్నది. కాని కొన్నివగా జరుగుటకు ప్రస్తుత పరిస్థితులు అడ్డుగానున్నవి. ఈ మధ్య తెలుగు కూలివాండ్రు నివసించు ప్రదేశములలో ఇక్కడి అంత్యజులు వర్లీలో కొంత బాధించుచున్నారను ఫిర్యాదులు వచ్చెను. వాటి విషయములో విచారించితిమి. ప్రక్క గృహములు వదలి వీరి గృహములకు వచ్చి ఆడవాండ్రకు పిల్లలకు స్వేచ్ఛలేకుండా నుండుట, మన పనివాండ్రతో జీలొనుట మున్నగు పరిస్థితులు కలిగినవి. మైత్రి నెలకొల్పుటకు, అధికారులవల్ల సరియగు కట్టుదిట్ట మీర్పాటగుటకును ప్రయత్నములు జరిపితిమి

సమ్మెలవల్ల కలిగిన నష్టములు

పై విషయములేగాక, ఆంధ్రులను పనివాండ్ర నిరక్షరాస్యతయు, నిస్సహాయతయు జూచి వారలను సమ్మెలలో దింపినందున చాలా కష్టములపాలైరి. ఆంధ్రకార్మికులకు సరియైన సహాయ లభింపనందునను, వారలలో సరియగు సంస్థ లేనందునను, సమ్మెలవల్ల నేదో లాభములభించునని వీరలలో కొందరు కూడ అందు జేరిరి. కాని, తరువాత ఇచట అమలులో నున్న కార్మిక వివాద పరిశీలన చట్టప్రకారము సమ్మె అక్రమమనినందును, వారిలో చాలామందిఉద్యోగములు పోయెను. ఉద్యోగములతో పాటు వారికి రానున్న సంవత్సర వేతనములు కూడ రాకుండా పోయెను. వీరిలో ఎయిడుద్వారా వీరి తరపు ప్రయత్నములు చేసి అధికారులకు విన్నవించితిమి కొందరికి లభించెను. కాని చాలామంది వ్యవహారము కొనసాగు తేలలేదు. పదకొండునెలలతరబడి నొక నేల వేతనము రావలసివచ్చినప్పుడు, సమ్మెమూలమున సమసిపోయెను. ఇంకా కొంత ప్రయత్నములు పల్చనయెడల వారలవాకిరీలు లభించుటయేగాక, వేతనములుగూడ లభించగలవను ఆశ యున్నది. తెగుప్రయత్నములు చేయుచున్నాము.

ఆంధ్రులలో నీప్రశ్నలు తీరి వారు వాగ్దానాన్నున్నమాదిరిగా నుండనిది, ఆంధ్రోద్యమప్రచారము దుర్లభముగదా! అది గాక, వర్లీ మున్నగు ఛాళ్ళు చాలా దుర్గంధయుతముగా నుండుట విదితమే. మహవార్లపుణ్యమాయని వర్లీ మురికికాలువ మూయబడినది. అందువల్ల కొంతగాలి శుభ్రపడినది. ఇండ్లు నున్నము వేయించుకొని, అనుభ్రతకు కారణము లేకుండా చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఒకవేళ అధికారులు సామ్యర్థ పెట్టకపోయినను, మన తెలుగువాండ్రదరం, ఇంటి కొక్కింటికి కొంత చందా వేయించి, వారి గృహములైనా శుభ్రపరచునంని ప్రయత్నములు చేయుచున్నాము. శీఘ్రకాలమునందే శుభ్రపడునమటకు సందేహము లేదు. అనేక కులములుగా నున్నను, ఆంధ్రభాషీయనను వీరియందు ప్రసరించి యెవరి కొందికాలమునకే వీరియందు ఇంకా ప్రజాసంస్థ లభ్యమవించి వీరిజీవనము సౌఖ్యవంతముగా జీయుననుటకు సందియము లేదు.

అఖిలభారత వర్షీయ విద్వత్సమ్మేళన-అలీఘర్

ఆయుర్వేద విశారద పరీక్షా ఫలితములు

పై సమ్మేళనపు కార్యదర్శి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

కొమాండూరి వెంకటాచార్యులు II క్లాసు
వాసం విశ్వేశ్వరరావు II క్లాసు.

ఆయుర్వేద భిషక్ పరీక్షాఫలితములు

యల్లమిల్లి కనకయ్య II క్లాసు
కొంప్రోలు రాఘవయ్య II క్లాసు
దాసం శేషయ్య III క్లాసు.

కావ్యవిశారద పరీక్షా ఫలితములు

కలిదిండి వెంకటశివరామకృష్ణంరాజు II క్లాసు.

బాలం సత్యవతి II క్లాసు.

మానసిక రోగవిశారద పరీక్షాఫలితములు

మేడిబోయిన వీరరాజు అయ్యగారు.

గుంటూరు హరిజనవిద్యార్థి వసతిగృహము

శ్రీ మద్దివెంకట రంగయ్యగారి రాజీనామా

గుంటూరు, మే 25 —

శ్రీ మద్దివెంకటరంగయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

కడచిన రెండు సంవత్సరములనుంచి గుంటూరు హరిజన విద్యార్థుల వసతిగృహమునకు నేను కార్యదర్శిగానుండి సేవచేయుచు వచ్చితిని. ఈ సంవత్సరము ఆంధ్రయూనివర్సిటీకి సంబంధించిన కళాశాలలు కూడా గుంటూరులో నుండుట కట్టడించినందువలన హరిజనవిద్యార్థి వసతిగృహమునభివృద్ధిచేయుట అత్యవసరమునగలదు. నేను శ్రీ కృష్ణాశ్రమము హరిజన హరిజనాభివృద్ధి పాఠశాల వసతిగృహమునకు కూడా కార్యదర్శిగానుండి దానిని జాగ్రత్తతో నిర్వహించ వీలుకలుగకుండా నున్నందువలన గుంటూరు హరిజనవిద్యార్థి వసతిగృహమునకు కార్యదర్శిగా నుండుట మానుకొన దలచినాను. కాబట్టి గుంటూరుజిల్లా హరిజన సేవాసంఘమువారుగాని, పురపాలక సంఘమువారుగాని లేక ఇతర హరిజన సేవాభిలాషులుగాని వసతి గృహనిర్వాణమునకు శ్రద్ధచేసి నిర్వహించ ప్రార్థించుచున్నాను. ప్రభుత్వము వలన సంవత్సరమునకు రు. 550 లు గ్రాంటు రాగలదు. నేను కార్యదర్శిపదవి మానుకొనుచుకు క్షమింప వేడుచున్నాను.

బొంబాయి ఆంధ్ర కార్మికులఇక్కట్లు

సమ్మెలవల్ల వారికి కలిగిన నష్టములు

బొంబాయి, మే 24:—

శ్రీనల్లాబాలచక్రవర్తి నరసింహాచార్యగారు (బి. యె. యల్. యల్. బి. అడ్వకేటు. బొంబాయి) ఇట్లు వ్రాయుచున్నారు:—

బొంబాయిలో తెలుగుపనివాండ్రు ప్రస్తుతము చాలా ఇక్కట్లపాలైరని తెలుపుట కెంతయు విచారించుచున్నాను. ఈమధ్య యుద్ధకలవరమువల్ల భయపడి చాలామంది నగరము వదలిపోయిరి. వాళ్లు ఏమాత్రమైనను కూడబెట్టినసొమ్ము రైలుకర్చులకు సరిపోయినది. మరల తిరిగి వచ్చుటకు త్రాణలేక గ్రామములలో చిక్కిడినవాళ్లు కొందరు. వచ్చిన వాళ్లకుగూడ ఉద్యోగములు మిల్లులలో పోయినవాళ్లు కొందరుగా నున్నారు.

ఆంధ్ర పనివాండ్ర విషయమై తెలుగు దేశ సంఘము తరపునను, లీగలు ఎయిడు పాసయిటి తరపునను కృషి మామూలుగ జరుగుచునే యున్నది. కాని కొన్నివగా జరుగుటకు ప్రస్తుత పరిస్థితులు అడ్డుగానున్నవి. ఈ మధ్య తెలుగు కూలివాండ్రు నివసించు ప్రదేశములలో ఇక్కడి అంత్యజులు వర్లీలో కొంత బాధించుచున్నారను ఫిర్యాదులు వచ్చెను. వాటి విషయములో విచారించితిమి. ప్రక్క గృహములు వదలి వీరి గృహములకు వచ్చి ఆడవాండ్రకు పిల్లలకు స్వేచ్ఛలేకుండా నుండుట, మన పనివాండ్రతో జీలొనుట మున్నగు పరిస్థితులు కలిగినవి. మైత్రి నెలకొల్పుటకు, అధికారులవల్ల సరియగు కట్టుదిట్ట మీర్పాటగుటకును ప్రయత్నములు జరిపితిమి

సమ్మెలవల్ల కలిగిన నష్టములు

పై విషయములేగాక, ఆంధ్రులను పనివాండ్ర నిరక్షరాస్యతయు, నిస్సహాయతయు జూచి వారలను సమ్మెలలో దింపినందున చాలా కష్టములపాలైరి. ఆంధ్రకార్మికులకు సరియైన సహాయ లభింపనందునను, వారలలో సరియగు సంస్థ లేనందునను, సమ్మెలవల్ల నేదో లాభములభించునని వీరలలో కొందరు కూడ అందు జేరిరి. కాని, తరువాత ఇచట అమలులో నున్న కార్మిక వివాద పరిశీలన చట్టప్రకారము సమ్మె అక్రమమనినందును, వారిలో చాలామందిఉద్యోగములు పోయెను. ఉద్యోగములతో పాటు వారికి రానున్న సంవత్సర వేతనములు కూడ రాకుండా పోయెను. వీరిలో ఎయిడుద్వారా వీరి తరపు ప్రయత్నములు చేసి అధికారులకు విన్నవించితిమి కొందరికి లభించెను. కాని చాలామంది వ్యవహారము కొనసాగు తేలలేదు. పదకొండునెలలతరబడి నొక నేల వేతనము రావలసివచ్చినప్పుడు, సమ్మెమూలమున సమసిపోయెను. ఇంకా కొంత ప్రయత్నములు పల్చనయెడల వారలవాకిరీలు లభించుటయేగాక, వేతనములుగూడ లభించగలవను ఆశ యున్నది. తెగుప్రయత్నములు చేయుచున్నాము.

ఆంధ్రులలో నీప్రశ్నలు తీరి వారు వాగ్దానాన్నున్నమాదిరిగా నుండనిది, ఆంధ్రోద్యమప్రచారము దుర్లభముగదా! అది గాక, వర్లీ మున్నగు ఛాళ్ళు చాలా దుర్గంధయుతముగా నుండుట విదితమే. మహవార్లపుణ్యమాయని వర్లీ మురికికాలువ మూయబడినది. అందువల్ల కొంతగాలి శుభ్రపడినది. ఇండ్లు నున్నము వేయించుకొని, అనుభ్రతకు కారణము లేకుండా చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఒకవేళ అధికారులు సామ్యర్థ పెట్టకపోయినను, మన తెలుగువాండ్రదరం, ఇంటి కొక్కింటికి కొంత చందా వేయించి, వారి గృహములైనా శుభ్రపరచునంని ప్రయత్నములు చేయుచున్నాము. శీఘ్రకాలమునందే శుభ్రపడునమటకు సందేహము లేదు. అనేక కులములుగా నున్నను, ఆంధ్రభాషీయనను వీరియందు ప్రసరించి యెవరి కొందికాలమునకే వీరియందు ఇంకా ప్రజాసంస్థ లభ్యమవించి వీరిజీవనము సౌఖ్యవంతముగా జీయుననుటకు సందియము లేదు.

అఖిలభారత వర్షీయ విద్వత్సమ్మేళన-అలీఘర్

ఆయుర్వేద విశారద పరీక్షా ఫలితములు

పై సమ్మేళనపు కార్యదర్శి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

కొమాండూరి వెంకటాచార్యులు II క్లాసు
వాసం విశ్వేశ్వరరావు II క్లాసు.

ఆయుర్వేద భిషక్ పరీక్షాఫలితములు

యల్లమిల్లి కనకయ్య II క్లాసు
కొంప్రోలు రాఘవయ్య II క్లాసు
దాసం శేషయ్య III క్లాసు.

కావ్యవిశారద పరీక్షా ఫలితములు

కలిదిండి వెంకటశివరామకృష్ణంరాజు II క్లాసు.

బాలం సత్యవతి II క్లాసు.

మానసిక రోగవిశారద పరీక్షాఫలితములు

మేడిబోయిన వీరరాజు అయ్యగారు.

ప్రాథమికపాఠశాలలో వృత్తివిద్యాబోధన

వర్ధాలో శిక్షణపొందిన ఉపాధ్యాయుల అర్హత నంగీకరించుట

(ప్రత్యేకవిలేఖరి)

వర్ధా, మే 24:—

అఖిలభారతగ్రామోద్యోగిసంఘ, గ్రామసేవక విద్యాలయములో కొగితముల పరిశ్రమయందు తెర్ఫీదుపొందిన ఉపాధ్యాయులు, మదరాసు రాజధానిలో, ప్రాథమిక పాఠశాలలలో వృత్తి విద్యా ఉపాధ్యాయులుగా నియమింపవచ్చునా? అను విషయములో, మదరాసు విద్యాశాఖా డైరక్టరుగారు యీమధ్య కొంతకాలమునుండి ఆలోచించుచున్నారు ఈవిషయముపై అఖిల భారతగ్రామోద్యోగ సంఘకార్యదర్శిగారు పరిశ్రమల డైరక్టరుగారికి వ్రాయగా విద్యాశాఖా డైరక్టరుగారు వారిని అర్హులుగా ఎంచుచున్నారనియు, కాని బోధనాశక్తియున్నదో లేదో మాచిమాత్రము అర్హులని సర్టిఫికేట్లు యివ్వబడునని, కాని సంఘువారు యిచ్చిన సర్టిఫికేటు రికగ్నయిజు చేయబడెనని 8వ తేదీని, 1858/42 గల జాబును వ్రాసియున్నారు. ఈవిషయములో అనేకమంది మదరాసు రాజధానినుండి యిచ్చటకు వ్రాయుచున్నారు.

కొగితముల పల్పు-యంత్ర సహాయం

శ్రీ కుమారప్పగారి అభిప్రాయము

(ప్రత్యేక విలేఖరి)

వర్ధా, మే 24:—

కొగితముల పల్పు తయారుచేయుటలో, యంత్రములసహాయము అపేక్షింపవచ్చునా? అనేవిషయమునుగూర్చి అఖిలభారత గ్రామోద్యోగసంఘ కార్యదర్శి కుమారప్పగారికి అనేకజాబులు వచ్చుచున్నవి. ఈ విషయములో, బోర్డు చేసిన తీర్మానము, గ్రామపరిశ్రమసిద్ధాంతములకు వ్యతిరేకము కదాయని పత్రికాప్రతినిధులు వీరిని ప్రశ్నింపగా యంత్రములవలన నష్టము లేదనియు, వాటిని సేవకులుగా మనము ఉపయోగించుకొనిన పరవాలేదని చేతులతో తయారుచేయలేనివి యంత్రములసహాయముతో చేసికొనవచ్చుననియు చెప్పిరి.

అట్లే ఆయుధములుకూడ నిర్మాణకార్యక్రమమునకు ఉపయోగించిన నష్టములేదనిరి కొగితములపల్పు తయారుచేయుట చాల కష్టమనియు, అందుచేయంత్రములసహాయము తీసికొనినచో ఎవరును నిరుద్యోగులు కారనియు, పైగా అట్టలు పల్పుతో చాలమంది కొగితములు తయారుచేయుటకు వీలుండుననియు నూలుపడకుట పల్పు తయారు చేయుట యీరెంటికీ సంబంధము లేదనియు చెప్పిరి.

కేంద్రీకరణ ఉత్పత్తి

గాంధిజీ ఆర్థిక తత్వములనుబట్టి కూడ కేంద్రీకరణ ఉత్పత్తికి తావు గల దనియు, రాజకీయముగా కేంద్రప్రభుత్వమునకు తావున్నట్లే యిచ్చటకూడ తావున్నదనియు గ్రామపరిశ్రమల ఉద్యమము దేశపరిస్థితుల పై నాధారపడుననియు చెప్పిరి.

శ్రీ కృష్ణాశ్రమము హరిజన ఇండస్ట్రియల్ స్కూల్

గుంటూరు, మే 25:—

పై పాఠశాల కార్యదర్శి మద్ది వెంకటరంగయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ పాఠశాల కేసని సెలవుల అనంతరం జూన్ 9 తేదిన తిరిగి ప్రారంభింపబడును. ఇదివరకు జరుగుచున్న పారిశ్రామికశాఖ గాక, పేరుతనగనూనెతో నడిగించు లాంతర్లు తయారుచేయుటయేగ జపాన్ దేశములోని గృహపరిశ్రమ పద్ధతి ననుసరించి చేకొగిత పరిశ్రమ యభివృద్ధి చేయుటకు జరుగుచున్నది. ప్రస్తుతం రోజుకు రెండు రీములకొగితములు పరిశ్రమతో తయారగుచున్నవి. ఈ సంవత్సరం మొత్తం 50 మంది వరకు హరిజన విద్యార్థులను చేర్చ వలిలామగలదు. కాన హరిజన సేవాభిలాషులు అచ్చగ్రామములలోని దీనహరిజనవిద్యార్థులను ప్రోత్సహించి అప్లికేషనులు పంపుళానునట్లు చేయుకోరెదను. 14 నుంచి 18 సంవత్సరములమధ్య వయస్సు గలిగినట్టియు, 5 వ తరగతి వరకు చదివినట్టియు విద్యార్థులు ప్రవేశింప నర్హులు భోజనాదిఖర్చులు ఉచితముగా నివ్వబడును. ప్రతి విద్యార్థి అనగము రు 2 లు డిపాజిట్ సొమ్ము కట్టవలయును. కోర్సు పూర్తి అయి తిరిగి వెళ్లునప్పుడు డిపాజిట్ వాపసు చేయబడును. విశ్వనాథ దేశోద్ధారక నాగేశ్వరరావుగారి సేవతో తయారగుచున్న వసతి భవనమును జూన్ నెలాఖరులోగా ప్రముఖుల వలన ప్రారంభోత్సవము జరిగించుటకు కృషి జరుగుట అనందముగా నున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

సెనెటుసభ్యుని యెన్నిక ప్రకటన

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజస్ట్రారుగారు గుంటూరు విశ్వవిద్యాలయ కార్యాలయం నుంచి యిట్లు ప్రకటించుచున్నారు:—

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెటునందు కడపజిల్లా స్థానికసంస్థలు మ్యునిసిపాలిటీల ప్రతినిధిగా నున్న శ్రీ కే. బాలనారాయణరెడ్డి బి. ఏ. బి. యల్. గారి సభ్యత్వ పదవి జూను 29 తో పూర్తియగుచుగాన వారిస్థానే మరియొకరియెన్నిక యేర్పాటు చేయవలెనని జిల్లాకలెక్టరును కోరడమైనది. ఈ విషయంలో వివరాలకు జిల్లా కలెక్టరుకే వ్రాసుకోవలెను.

గుంటూరుజిల్లాబోర్డు మ్యునిసిపాలిటీల ప్రతినిధిగానున్న సి. రామకృష్ణా యల్. యం. యస్. గారి సెనెటు సభ్యత్వము మే 16 తో అయిపోవుచుగాన ఆ జిల్లాకలెక్టరుగారు ఆ యెన్నికను జరుపవలసినదిగా కోరబడిరి. అందుకు సంబంధించిన వివరములకు గుంటూరుజిల్లా కలెక్టరుగారికి వ్రాసుకోవలెను.

సంపాదకలేఖ

బర్మా ఆయిలు కంపెనీ కార్మికులు

బర్మానుండి తిరిగివచ్చిన ఒక ఆంధ్ర కార్మికుడు బోడ చిట్టయ్యగారు బర్మా ఆయిలు కంపెనీలోను తదితర వర్తకసంస్థలలోను పనిచేయుచు ఈదేశమునకు తిరిగి వచ్చినవారి దుర్భరస్థితినరించి రాజమహేంద్రవరమునుంచి యిట్లు వ్రాయుచున్నారు:

బి. ఓ. సి. కంపెనీలో పనిచేయు కార్మికులు, గుమస్తాలు, యేదోవిధముగా యీదేశమున వచ్చిపడితిమి. కాని దాచుకొనిన వేలకొలది ప్రావిడెంటుఫండు కో-ఆపరేటివు క్రెడిట్ సొసైటిలో కూడబెట్టుకొనినధనము చాల ఉన్నది. అదియంతయు దక్కకుండగనే పోయినది. ఇట్లే యితర కంపెనీలలో పనిచేయు కార్మికులు, గుమస్తాలు కూడ జెట్టిన ధనంకూడా పోయినది. అందు ఎక్కువగా మన ఆంధ్రులే.

అక్కడ కష్టాలకన్న యిక్కడకు వచ్చిన తరువాత కష్టాలు అధికముగా నున్నవి. ఇక్కడ యుండుటకు ఇండ్లు, కట్టుకొనుటకు బట్టలు, వంటచేసుకొనుటకు పాత్రలు లేక, చేతిలో దమ్మిడయిన లేక, అన్నమో రామచంద్రా యని అల్లాడుచున్నారము. ఆదరించువారు కనబడరు. శ్రీ గవర్నమెంటువారు బర్మా శాంతిశరణార్థులకు ధనసహాయము చేసెదమని యు పత్రికలలో ప్రచురించిన ప్రకటనలు చూచి గంపెడాశతో శ్రీ జిల్లా కలెక్టరువారి దివ్యసముఖమునకు అర్జీదాఖలు చేసుకొంటిమి. ఇప్పటికి రెండుమాసములు కావచ్చుచున్నది దాని ఫలితం మంతవరకు లభించలేదు. శ్రీ ప్రభుత్వమువారు చేయు సహాయము ప్రాణములు పోవకముందు లభించిన ప్రాణములు దక్కును. బర్మా గవర్నమెంటు ఉద్యోగస్థులకు భారత ప్రభుత్వమువారు వారి వారి ప్రావిడెంటుఫండును, పింఛను వగైరా లిచ్చుటకు ఒక ప్రత్యేక యుద్యోగిని నియమించినట్లు పత్రికలద్వారా తెలియుచున్నది. కాని కంపెనీలో పనిచేయు భారతి కార్మికులకు, గుమస్తాలకు ఎటువంటి సహాయము కనబడుటలేదు.

కంపెనీయధికారులు మాటలాడుటలేదు. వేలకొలది ధనమును విడిచిపెట్టుకొని పిల్లలతో అధికకష్టాల పాలగుచున్నాము. ఈ మధ్య బర్మాఆయిల్ కంపెనీవారు లోకల్ కలెక్షెంటు పనివాండ్రను పదిరోజులలో వారివారి యున్నతావులు తెలుపుకొనుచు అర్జీలుపెట్టుమని పత్రికలలో బర్మాఆయిల్ కంపెనీవారు ప్రకటనచేసి యున్నారు. ఈ ప్రకటన "యూంగ్లో - యిండియనులకు నెలకు రెండువందల రూపాయలుపైగా సంపాదించుకొను అగ్రిమెంటువారలకేగాని నెలకు 150 రూపాయలకు తక్కువగానుండు కార్మికులకు, గుమస్తాలకు వర్తించదు. కాన మాకష్టాలు గట్టెక్కించుటకు ప్రభుత్వమువారును జేరియనాయకులు తన్నుశ్రద్ధ వహించి బర్మాలో ప్రయివేటుకంపెనీలు అందు ముఖ్యముగా బర్మాఆయిల్ కంపెనీవారి యొద్దనుండి రావలసిన కార్మికుల గుమస్తాల ప్రావిడెంటు ఫండు కో-ఆపరేటివు సొసైటీలో దాచుకున్నసొమ్ము యిప్పించే ఏర్పాటు చేసి మాకుటుంబాలను రక్షించ వేడుకొనుచున్నారము.

బర్మా శరణార్థుని దీనగాథ

మద్రాసు, మే 27:—

దక్షిణ జిల్లాలకు చెందిన అంగడు అను బర్మా శరణార్థి యొకడు తీవ్రజ్వరముచే బాధనొందుచు కలకత్తానుంచివచ్చి, నాల్తేరులో ఎటులనో పూరీ ప్యాసెంజరులోపడెను. మరుగుదొడ్డిలోనికిపోగా అతనికి స్మారకము తప్పుటయు, గడియలోపల పడుటయు మద్రాసుచేరు పర్యంతము అతనిస్థితి ఆరయువారు లేకపోయిరి. సెంట్రల్ స్టేషనుకు రైలు వచ్చినమీదట ఒక సార్జెంటు దొడ్డితీసుకు తీయగ ఈ దృశ్యమాతని కంట్లపడెను. అతనిని వెంటనే జనరల్ ఆసుపత్రికి చేర్చగ పృష్ఠ వచ్చెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

సెనెటుసభ్యుని యెన్నిక ప్రకటన

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజస్ట్రారుగారు గుంటూరు విశ్వవిద్యాలయ కార్యాలయం నుంచి యిట్లు ప్రకటించుచున్నారు:—

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెటునందు కడపజిల్లా స్థానికసంస్థలు మ్యునిసిపాలిటీల ప్రతినిధిగా నున్న శ్రీ కే. బాలనారాయణరెడ్డి బి. ఏ. బి. యల్. గారి సభ్యత్వ పదవి జూను 29 తో పూర్తియగుచుగాన వారిస్థానే మరియొకరియెన్నిక యేర్పాటు చేయవలెనని జిల్లాకలెక్టరును కోరడమైనది. ఈ విషయంలో వివరాలకు జిల్లా కలెక్టరుకే వ్రాసుకోవలెను.

గుంటూరుజిల్లాబోర్డు మ్యునిసిపాలిటీల ప్రతినిధిగానున్న సి. రామకృష్ణా యల్. యం. యస్. గారి సెనెటు సభ్యత్వము మే 16 తో అయిపోవుచుగాన ఆ జిల్లాకలెక్టరుగారు ఆ యెన్నికను జరుపవలసినదిగా కోరబడిరి. అందుకు సంబంధించిన వివరములకు గుంటూరుజిల్లా కలెక్టరుగారికి వ్రాసుకోవలెను.

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

రాజ్యాంగ సంస్కరణ తీర్మానముపై తీవ్ర భిన్నాభిప్రాయములు

జపానువాగ్దానాలను నమ్మవద్దు

కొరియా మంచూరియాల చరిత్రలలోని గుణపాఠములు

ఎ. ఆర్. పి, దళముతో ఎంతవరకు సహకారం చెయ్యవచ్చు

కాంగ్రెసు వాలంటీరులకు రాజేంద్రప్రసాదు ఉద్బోధ

మాంఘీరు, మే 26:—

నేడు యిక్కడజరిగిన బహిరంగసభలో పుపన్యసిస్తూ జపానువారివల్ల బొల్లి వాగ్దానాలను గురించి డాక్టరు రాజేంద్రప్రసాదుగారీలాగు చెప్పారు.

"జపానువారివంటి స్నేహితులు మనకు వద్దుబాబు. ఇటువంటి స్నేహితులు మనకు దాపరించకుండా భగవంతుడు మనలను రక్షించునుగాక.

"ఇండియా దేశంలో బ్రిటిషువారిప్రభుత్వం లేకుండా చేసి ఇండియాకు స్వాతంత్ర్యము లభించేలాగు చేస్తాము" అని ఇప్పుడు జపానువారు కల్లబొల్లి వాగ్దానాలను చేస్తున్నారు. వీరివల్ల యిదివరకు కొరియాకున్నూ మంచూరియాకున్నూ యెటువంటి గతిపట్టిందో భారతీయులకు బాగా తెలిసే వుంది. జపాను వారి సద్భావమెటువంటిదో మనము తెలుసుకోగలుగడానికి ఈ రెండు దేశాలకు పట్టిన గతి మనకొక గొప్ప కాంతిగల దీపం వంటిది.

యుద్ధానంతరం అన్ని దేశాలకు స్వాతంత్ర్యం

"ఈ యుద్ధం ముగియగానే ప్రపంచంలో అన్ని దేశాలకూ కూడా స్వాతంత్ర్యము లభిస్తుంది. అన్ని దేశాలలోను ప్రజాపరిపాలనపద్ధతి ఏర్పడుతుంది. ఇందుకే మేము జర్మనీ ఇటలీ దేశాలవారితో యుద్ధము చేస్తున్నాము." అని యీ యుద్ధం ప్రారంభమైన కొత్తలో బ్రిటను దొరతనంవారుకూడా ప్రకటించారు. ఇప్పుడు జపానువారు కూడా ఇండియాకు స్వాతంత్ర్యము లభించేలాగు చేస్తామని వాగ్దానము చేస్తున్నారు.

రక్తపాతము అక్కరలేదు

ఇండియా దేశరక్షణ నిమిత్తం ఒక్క మానవుని శరీరములో నుంచి ఒక్క రక్తపు బొట్టు కింద పడనవసరమే లేదు. ఒక చిటికెడు తుపాకిమందైనా ఖర్చు కానక్కరలేదు. మీరు మమ్ములను వదిలేస్తే మాపాట్లు మేము పడతాము. మీరీలాగు చేస్తే ఇండియాకు స్వాతంత్ర్యంలభిస్తుంది ఇండియాలో ప్రజాపరిపాలనం యేర్పడుతుంది. అమెరికా బ్రిటను దేశాలవారితో భారతదేశీయులకు శాశ్వతమైన మైత్రి యేర్పడుతుంది. పశ్చిమ ఖండాలలోని దేశాలవారుగాని తూర్పు ఖండాలలోని దేశాలవారుగాని ఇండియా మీదికి యుద్ధానికి రాజాలరు" అని మనము బ్రిటను అమెరికా దేశాలవారికి తెలియజేస్తున్నాము.

రాష్ట్రంలో సంచారం

నా ఆరోగ్యము సరిగా లేనప్పటికి నేనిపుడు వీరోరు రాష్ట్రంలో ప్రజలందరిని కలుసుకోవడం చాలా అవసరమని నా అంతరాత్మ చెబుతూవుంది. అందువల్ల నేనీరాష్ట్రమంతటను సంచారము చేయుటకు నిశ్చయించాను. ఇపుడు ఇండియా కు మిక్కిలి చేరువగావున్న దేశాలలో అత్యల్పకాలములోనే చాలా ప్రమాదకరమైన పరిస్థితు లేర్పడ్డందున మనమిపుడు యేమిచేయవలెనో కూడా మనకు తెలియడములేదు. ఈరాష్ట్రములో ప్రజలందరు చాలా ఖంగారుపడుతూ నేనేమి చెబుతానో అని యెదురుచూస్తూవున్నారు. ఇండియాలో మొగలాయి వంశపు రాజుల పరిపాలనము తొలగిపోయినతరువాత యింత గొప్ప ఉపద్రవము మనదేశానికి మళ్లీ యెన్నడూ కలగలేదు.

స్వయంపోషక సిద్ధాంతం

ప్రతిగ్రామము స్వయం పోషకముగా నుండవలెను. ప్రతియింటిలోను రాట్టాలమీద నూలు వడకవలెను. రైతులు అన్ని పంటలను చాలా అధికంగా పండించవలెను. ప్రతిగ్రామంలోను ప్రజలకందరికి కావలసిన అన్ని పదార్థాలన్నూ బట్టలన్నూకూడా ఆ గ్రామములలోనే తయారుకావలెను.

సన్మానపత్రం

వీరోరు మాజీ ప్రధానమంత్రి శ్రీ కృష్ణసింహాగారు మాంఘీరు పౌరులపక్షమున రాజేంద్రప్రసాదుగారికి సన్మాన పత్రమును సమర్పించారు.

భారతీయుల కర్తవ్యం

మాంఘీరు, మే 26:—

నేడు మాంఘీరులో మరికొక బహిరంగసభలో కూడా రాజేంద్రప్రసాదుగారు వుపన్యసించారు. రాజేంద్రప్రసాదుగారీలాగు చెప్పారు:—

"విశ్వమానవహితార్థమున్నూ భూతదయతోను కనికరముతోను దుస్థితిలోవున్న ప్రజలకందరికి సహాయముచేయుట భారతదేశీయులకందరికి యిప్పుడు ముఖ్యకర్తవ్యమైయున్నది. ఇందునిమిత్తము ప్రతిచోటను సంఘాలు ఏర్పడుతున్నాయి వీటిలో కాంగ్రెసువారందరూకూడా ముఖ్యంగా చేరవలను. ప్రభుత్వోద్యోగులు యిందునిమిత్తం ఏర్పరచినసంఘాలలోకూడా కాంగ్రెసువారు నిరభ్యంతరంగా చేరవలెను.-అని నాయకులు సలహానిచ్చియున్నారు ఈ విషయంలో కాంగ్రెసువారన్నిపార్టీలవారితోనుకలసిపని చేయవలెను. కాంగ్రెసువారే మార్గదర్శులు కావలెను.

ఎ. ఆర్. పి. దళంతో సహకారం

మాంఘీరులో కాంగ్రెసువారు రక్షణార్థుల సహాయసంఘము నేర్పరుచుటలో చాలా శ్రద్ధగా పనిచేసినందుకు నేను వారి నభినందిస్తున్నాను.

ఏ. ఆర్. పి. విధానముతో సైనికశాఖవారికికూడా కొంతసంబంధం వున్నది గనుక కాంగ్రెసువారు దీనిలో చేరినయెడల ప్రజలో చాలాసంశయాలు కలగవచ్చును. కనుక యీ విషయంలో కాంగ్రెసువారు చాలా జాగ్రత్తగావుండవలెను, ప్రభుత్వ సంఘాలకూ కాంగ్రెసు సంఘాలకూ సంఘర్షణములు యేర్పడగూడదు. ప్రభుత్వముతోను సైనికశాఖతోను సంబంధముగల సంఘాలలో కాంగ్రెసువారు కార్యనిర్వాహకులుగాన ప్రధానస్థానములు గాను వుండగూడదు. ప్రభుత్వోద్యోగులు యేసభలలో పాల్గొంటారో ఆ సభలలో కాంగ్రెసువారు పుపన్యాసములు నియ్యగూడదు కాంగ్రెసువారు ప్రత్యేకంగా సభలను జరిపి ఏ. ఆర్. పి. సంఘాల చేనేపనిని ప్రజలకు తెలియజేయుచు ప్రవీణులయిన ప్రభుత్వోద్యోగులు తమకు తెలియజేసిన సంగతులు నన్నిటినికూడా కాంగ్రెసు నాయకులు తమ సభలలో ప్రజలకు తెలియజేస్తూనే వుండవలెను. కాంగ్రెసువారు వలంటీరుదళముల నేర్పరచవలెను. వీటిలో చాలామంది ప్రజలు చేరేలాగు గట్టిప్రయత్నమును చెయ్యవలెను. ఏ. ఆర్. పి. సంఘాలకు సంబంధించిన వేరువేరు శాఖలకు కాంగ్రెసు వలంటీరులు సర్వవిధములా సహాయము చేయవలెను గాని అందుకు జీతబత్తెములకింద ఆ సంఘాలవారివద్దనుంచి ధనమును పుచ్చుకోగూడదు. విమానదాడులు జరిగినప్పుడు ప్రజలు తమ అర్థప్రాణములను రక్షించుకొనుటకు అవలంబించవలసిన పద్ధతులను వివరంగా తెలిపే కరపత్రములను కాంగ్రెసువారచ్చువేయించి ప్రజలకందరికి పంచిపెడుతూ వుండవలెను. ఇతర రీతులుగా ప్రచారముకూడా చేస్తూ వుండవలెను. దొరతనమువారేర్పరచిన ప్రెయిరింగు పాఠశాలలలో కాంగ్రెసువారు ముఖ్యంగా చేరవలెను. వాటిలో ప్రవీణులు నేర్పే విషయాలను బాగా తెలుసుకోవలెను. అధికారుల పుత్తరులవుల కన్నిటికి కాంగ్రెసువారు బద్రులు కావలెను. ప్రజలందరూ కూడా యీలాగే చేయవలెనని కాంగ్రెసువారు తెలుపుతూ వుండవలెను. విమానదాడిని సూచించే బాకాను (సైరెను) వూదినవెంటనే ప్రజలందరు షెల్టరులలోకి పోవలెను.

స్వార్థపరత్వం పనికిరాదు

కాంగ్రెసు వలంటీరులకు లేశమైనా స్వార్థపరత్వం వుండగూడదు. వారధికమైన ధైర్యమును కలిగి వుండవలెను. వలంటీరు దళాలు చాలా బలిష్టములుగా వుండవలెను ప్రభుత్వాధికారులు తమ విధులను సరిగా నెరవేర్చజాలని స్థితి యేర్పడ్డప్పుడు దేశంలో అల్లరులు దోపిడులు మొదలైనవి జరగకుండా వుండేలాగు చేయడము కాంగ్రెసు వలంటీరు దళములకు ముఖ్యకర్తవ్యమై వున్నది. ఈ దళములు బలిష్టములుగా లేకపోయినా, వలంటీరుల కధికమైన ధైర్యము లేకపోయినా వీరు తమవిధిని సరిగా నేరవేర్చజాలరు. దేశంలో శాంతిక్రమాలను నిలబెట్టుటకు యితరపార్టీల వారితో కాంగ్రెసువారు కలసి పనిచేయవలెనని భారతకాంగ్రెసు కార్యసంఘమువారిది వరకే ప్రకటించివున్నారు. ఇందునిమిత్తం ప్రతి గ్రామంలోను పట్టణంలోను నగరంలోను అన్ని పార్టీలవారు కలసి ప్రజారక్షక సేవాదళముల నేర్పరచవలెను"

బొంబాయిలో బస్‌వర్కర్ల సమ్మె

బొంబాయి, మే 27:—

16 ఏండ్ల అనంతరము తిరిగి బస్‌డ్రైవర్లు, కండక్టర్లు 600 మంది గురువారంనుంచి సమ్మె కట్టుటకు నిశ్చయించిరి. జేతనాలు, బోనసూ హెచ్చించవలెననుట వారిసమ్మెకు కారణము. ట్రాఫిక్ యూనియన్‌వారిందులకు సహకరింప నిరాకరించిరి. బస్‌కంపెనీలవారు బస్సుల తిగ్గించి నడపింప నిశ్చయించిరి. ఆర్బిట్రేషన్‌కు ఈవిషయమును బంపవలెనని ప్రభుత్వ మనగా తమ కోర్కెలు సహేతుకమైన వగుటవల్ల ఆర్బిట్రేషను అవసరంలేదని బస్‌వర్కర్లు అభిప్రాయపడిరి. ట్రాంవేవర్కర్లకు ఇది సంబంధించలేదు 170 బస్సుల నడకకు దీనివల్ల నిరోధము కలుగును. కంపెనీవాళ్లు ఆర్బిట్రేషనుకు సుముఖులే.

సింధులో అరాచకము

మహాత్ముని సూచనలు

అసెంబ్లీ కాంగ్రెసు పార్టిలో చర్చ

సింధుప్రధాని ఢిల్లీప్రయాణం

పోలీసులలో సంఘర్షణ అరెస్టులు

కరాచీ, మే 27:—

నేడు సింధుఅసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారి సభ జరిగింది. మొత్తము 9 మంది సభ్యులలోను 5 మంది సభకు వచ్చారు. ప్రధానమంత్రి అల్లాబక్షుగారు కూడా సభకు వచ్చారు. హత్రుల దురాగతములు నడవనివేయుటకు గాంధిమహాత్ముని సూచనలు మొదలైన విషయములను గురించి సభలో రెండుగంటలసేపు చర్చ జరిగింది.

గిద్వానీగారి ఆమోదం

సింధురాష్ట్రీయ కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు డాక్టరు చాయితరాం గిద్వానీగారు మహాత్ముని సూచనల నన్నిటిని పూర్తిగా ఆమోదించారు. అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారి సభలో చెప్పారు.

సింధు ప్రధానమంత్రి ఢిల్లీ వెళ్లుట

కరాచీ, మే 27:—

జాతీయ దేశరక్షణ సంఘసభ ఢిల్లీలో జరుగుతుంది. ఆసభలో పాల్గొనుటకు సింధు ప్రధానమంత్రి ఖానుబహదరు అల్లాబక్సుగారు రేపుపొద్దున్న కరాచీనుంచి విమానంమీద ఢిల్లి వెళతారు. ప్రధానమంత్రితోపాటు సింధుప్రభుత్వం ఆర్థిక కార్యదర్శి జె. సి. బోల్టను, పబ్లికువర్కు కార్యదర్శి సి. జి. హాసు, పబ్లికువర్కు శాఖకు చేరిన ఎం.టి. మతరాచీగార్లు కూడా విమానంలో ఢిల్లీ వెళతారు. సింధునది నీళ్ల కొత్తస్కీమును గురించి పి. డబ్ల్యు. డి. శాఖ వారిద్దరు ఢిల్లీలో సైనికాధికారులతో మాట్లాడుతారు. ఈస్కీముకు 160 లక్షల రూ॥ వ్యయమవుతుంది.

సింధులో హత్రుల తిరుగుబాటును గురించి సింధు ప్రధాన మంత్రి ఢిల్లీలో ఇండియా ప్రభుత్వ సంఘంవారితో మాట్లాడుతాడు.

సింధుసంఘం సూచనపై గవర్నరు కార్యదర్శి విమర్శ

కరాచీ, మే 27:—

హత్రుల తిరుగుబాటు నడచివేయుటలో సింధు గవర్నరు ప్రత్యేకబాధ్యతను వహించవలెనని బొంబాయిలోని సింధుదేశీయుల సంఘంవారొక తీర్మానము చేసి దానిని సింధు గవర్నరుకు పంపారు. దీనినిగురించి సింధుగవర్నరు కార్యదర్శి నేడు యీలాగు వక్త ప్రకటన చేశాడు. ఈ విషయములో గవర్నరు ప్రత్యేక బాధ్యతను వహించవలెనని యీ సంఘంవారు కోరడము ప్రతిపాదనము (రిజల్యూషనరీ) వంటిదే. మార్పు తిరుగుబాటు నడచివేయుటకు చేయబడే యేర్పాటుల విషయములో మంత్రివర్గంవారు తనతో పూర్తిగా యేకీభవిస్తూనే వున్నారని గవర్నరు యిదివరకు చాలా సారులు ప్రకటించివున్నాడు. ప్రతిరోజూ గవర్నరు మంత్రులు కలసి ఆలోచించియే వుత్తరువులను పంపుతున్నారు. ఆ వుత్తరువుల ప్రకారమే పోలీసు శాఖాధికారులు పనిచేస్తున్నారు. గవర్నరూ మంత్రివర్గవారూ కలసి యిప్పుడు మరికొన్ని యేర్పాటులను కూడా చేశారు. వీటిని పోలీసుశాఖవారు త్వరలోనే అమలులో పెడతారు.

"హత్రుల తిరుగుబాటు నడచివేయుటకు సింధుమంత్రులకు తగు సామర్థ్యం లేదని బాగా వెల్లడి అయింది గనుక మీ రీవిషయములో ప్రత్యేకబాధ్యతను వహించవలెను. మీరు వెంటనే తగిన యేర్పాటులను చేయవలెను. లేకపోతే సింధులో హిందువుల కత్యధికమైన దుస్థితి కలుగుతుంది" అని బొంబాయిలోని సింధుదేశీయులసంఘంవారు యీనెల 15 తేదీని సింధుగవర్నరుకు వ్రాశారు."

పోలీసులతో సంఘర్షణ—అరెస్టులు

కరాచీ, మే 27:—

సింధు హైదరాబాదు జిల్లాలో సంఘదాబాదులో మొన్న పోలీసువారికి హత్రులకు పోట్లాటజరిగింది. రెండు పార్టీలవారు తుపాకులను కాల్చారు. హత్రులలో యిద్దరు పారిపోయారు. పోలీసువారు 32 మంది హత్రులను అరెస్టుచేశారు. ఈ 32 మందిలోను పంజాబు మెయిలు దురంతములో పాల్గొన్నవారు. 11 మంది వున్నారు, వారిలో వకడు అప్రూవరుగా వుండడానికి అంగీకరించాడు. తక్కిన హత్రులందరూ పారిపోయారు పోలీసువారిలో యెవరికీ గాయాలు తగలలేదు.

ఫ్రెడ్రికు ఎంగుగారికి సర్వాధికారములు

సింధులో హత్రుల తిరుగుబాటు నడచివేయుటకు ఇండియా దొరతనమువారిచే ప్రత్యేకముగా నియమించబడిన ఫ్రెడ్రికు ఎంగుగారు నేడు సాయంకాలం కరాచీ వస్తారు. వీరికి సర్వాధికారము ఇయ్యబడునని తెలిసింది. వీరు యిక్కడికి రాగానే స్థితిగతులను సరిగా తెలుసుకుంటారు. తరువాత అవసరమైన యేర్పాటుల నన్నిటిని చేసారు.

పోలీసువారికి ప్రత్యేక ఫించనులు

"సింధులో హత్రులతో పోరాడుటలో గాయాలుతగిలిన పోలీసువారికిన్నీ చనిపోయిన పోలీసువారి కుటుంబాలకున్నూ ప్రత్యేక ఫించనులు యియ్యబడును. ఈనివయములో పేళమైనా ఆలస్యము జరగగూడదని దొరతనమువా రాజ్ఞాపించారు"అని ప్రభుత్వమువారు నేడు ప్రకటించారు.

అసత్యవదంతి ఖండన

కరాచీ, మే 27:—

పంజాబుమెయిలు దురంతమును గురించి ప్రధానమంత్రి ఖానుబహదరుఅల్లాబక్సుగారికి ముందుగానే తెలుపబడెను అనేవదంతులు చాలా అధికంగా వున్నాయి. ఇది కేవలం పుక్కిటిపురాణాలే. అల్లాబక్సుగారు అంతకు పూర్వమే హైదరాబాదుకు వెళ్లుటకు నిశ్చయించారు. అందువల్ల వారు యీనెల 16 వ తేదీని పంజాబుమెయిలులో హైదరాబాదు వెళ్లి అక్కడ దిగిపోయారుగాని ఆవాడు టాండోఆదంవద్ద హత్రులు పంజాబుమెయిలును పడగొడతారని ఆయనకు ముందుగా తెలిసినందువల్ల హైదరాబాదులో దిగిపోలేదు అని దొరతనంవారు యీవాళ ప్రకటించారు.

గాంధిమహాత్ముని శాంతివిధానమునకు హత్రులు లొంగరు

శ్యాయదాసు పి. గిద్వానీగారి ప్రకటన

కరాచీ, మే 27:—

హత్రుల తిరుగుబాటు నడచివేయుటకు గాంధిమహాత్ముడు చేసిన సూచనలనుగురించి శ్యామదాసు పి. గిద్వానీగారు నేడీలాగు ఒకప్రకటన చేశారు.

"గాంధి మహాత్ముడు సాధుపుంగవుడు. సంపూర్ణ అహింసానిరతుడు. గనక తన సిద్ధాంతముప్రకారము హత్రులతిరుగుబాటును నడచివేయుటకు తగినవని తనకు తోచిన సూచనలను మహాత్ముడు చేశాడు. "ఇప్పుడు సింధులో మంత్రులుగావున్నవారు మంత్రిపదవులకు రాజీనామాలనిచ్చి హత్రులదేశానికి వెళ్లి వారితో కలసిమెలసివుండి వారికి నచ్చజెబితే వారు మంచిదారికి వస్తారు" అని మహాత్ముడు వ్రాశాడు. సమాధానపద్ధతివల్ల హత్రులు మంచిదారికి వస్తారన్న అభిప్రాయంతోనే కాబోలు దొరతనంవారు యేప్పటివరకు యీ తిరుగుబాటు నడచివేయుటకు కఠినమైన పద్ధతుల నవలంబించలేదు ఈ తిరుగుబాటు చాలా నెలలనుంచి జరుగుతూవున్నప్పటికి మంత్రులు చూసీ చూడనట్లు వూరుకుంటూనె వచ్చారు. అందువల్లనే యిది యిప్పుడు యీ రీతిగా పరిణమించింది. కాంగ్రెసువారున్నూ మంత్రులున్నూ యెంత నచ్చజెప్పినా హత్రులు దారుణకృత్యాలను చెయ్యడంమానరు. గనక వీరి పితూరీ నడచివేయుటకు దొరతనంవారు యిప్పుడైనా వెంటనే సేనలను నియమించవలెను."

ఆస్ట్రేలియాకు జపాను హెచ్చరిక

జపానుప్రధాని ప్రసంగము

నూతనవ్యవస్థలో చేరవలెనను సూచన

టోకియో, మే 27:—

జపాను ప్రధానమంత్రి యగు జనరలు టోజోగారు జపానుపార్లమెంటు సభలో ఉపన్యసించిరి. ఈ జపాను పార్లమెంటు సమావేశము అసాధారణ సమావేశము. రెండు దినములు జరుగును. నేడు బుధవారంనాడు జపానుచక్రవర్తి యీ సభ సమావేశమును ప్రారంభించెను. జనరలు టోజోగారుపన్యసించుచుండు ఇట్లు చెప్పిరి:- జపానువారి యాజమాన్యమున ఏర్పాటు కానున్న తూర్పు ఆసియాఖండ సామ్రాజ్యము నందు ఆస్ట్రేలియాకూడా చేరవలెననియు, ఆ విషయములో ఆస్ట్రేలియా ప్రభుత్వము తిరిగి బాగా ఆలోచించుకొని తనకర్తవ్యమును నిర్ధారణ చేసికొనవలెననియు ఆస్ట్రేలియాను హెచ్చరించుచున్నాను. జపాను యొక్క బలము నిలకుదరముగా స్థిరపడినది.

అమెరికాతోను, బ్రిటిషువారితోను ఇంకను యుద్ధము చేయవలసియున్నది.

జపాను విదేశాంగమంత్రి యుపన్యాసము

జపాను విదేశాంగమంత్రియగు ఆమిరలు టోగోగారిట్లు చెప్పిరి:

తూర్పు ఆసియాఖండములో జపానువారు యుద్ధము ప్రారంభించిన నాటినుండియు నేటివరకు జపానుకు రష్యాకుగల పరస్పర వ్యవహార సంబంధములలో మార్పు ఏమియును కలుగలేదు.

యుద్ధారంభమునుండి జపానుకు జననష్టము

జపానువారు అమెరికాతోను ఇంగ్లాండుతోను యుద్ధము ప్రకటించిన నాటినుండి గత ఏప్రెలు 30 తేదీవరకుగాన్నీ యుద్ధరంగములలోను జపానువారికి 9 వేలమంది సైనికులను సైకోద్యోగులను మరణించిరి. 20 వేలమంది గాయపడిరి. అని జపాను ప్రధాని యగు టోజోగారు చెప్పిరి.

లండను టైమ్సు వ్యాఖ్య

లండను, మే 28:—

జపాను పార్లమెంటు యొక్క ప్రథమ సమావేశములో జరిగిన ఉపన్యాసములను గూర్చి లండను టైమ్సు పత్రిక నేడు సంపాదకీయవ్యాసమును యీ క్రిందిరీతిగా వ్రాసెను:—

జపానులోని సైనిక పక్షనాయకులును, జపాను ప్రధాన మంత్రియగు టోజోగారు చాలా తీవ్రంగా ఉపన్యసించెను. ఆస్ట్రేలియా ప్రభుత్వమువారు జపాను సంకల్పించిన తూర్పు ఆసియాఖండ సామ్రాజ్యములో చేరుటకు అంగీకరించవలెను. ఆవిషయమై ఆస్ట్రేలియా ప్రభుత్వము తిరిగి బాగా ఆలోచించుకొని బుద్ధి మార్చుకోవలెను లేనిచో, అందువల్ల కలిగే ఫలితములు ననుభవించవలెను అని ఆస్ట్రేలియనులను టోజో హెచ్చరించెను. ఆస్ట్రేలియనులు అట్టిఫలితములను అనుభవించుటకు స్థిరసంకల్పులై యున్నారు. అంతేకాదు. అట్టి ఫలితములకు ప్రాయశ్చిత్తముకూడా చేయనిశ్చయించియున్నారు. వైనాలోని మార్షలు నియాంగుకైమేకుగారి అధికారం క్రమేణ క్షీణించుచున్నదని టోజో చెప్పెను. ఈ విధంగా జపానుప్రభుత్వం ఇదివరలో అనేక పర్యాయములు ప్రగల్భములు చాలాపల్కియున్నది. అనుటలనే తిరిగిపలుకుటవల్లకలిగే ప్రయోజన మేమియులేదు. వైనావారు అలసియున్నారు. కాని, లంకను అనేక రణరంగములలోనిల్చి వైనాసేన లంకను ధైర్యంగా మొండి పట్టుదలతో పోరాడగలవు.

భారతదేశము, భారతీయులదే యనియు, భారతదేశ స్వాతంత్ర్యమును సాధించుటకు భారతీయులు యీ తరుణములో తయారుకావలెననియు జపాను విదేశాంగమంత్రియగు ఆమిరలు టోగో భారతీయులను ప్రబోధించెను. కాని, యిదంతా మాస్తే చేపలను ఉద్ధరించడానికి కొంగ జపం చేస్తున్నట్లుగా ఉన్నది.

కొంచెందూరం ఆలోచించినట్లయితే, ఒకవిషయం బోధపడగలదు. ఇంతవరకూ జపానువారు జయించిన దంతయున్నూ యికముందు వారు జయించిబోవునది యంతయున్నూ స్థిరంగా నిలిచేదికాదు. జపానువారు ఇంతవరకూ జయించిన దూరప్రాంత రాజ్యాలను తమ వశములో నుంచుకొనుటకు తగినంత సాధనము వారికి ఉండవలెను. జపానువారికి యిప్పటికే సాధనాలు తక్కువగా ఉన్నవనియు, ప్రస్తుతము వారికి నిల్వగా ఖాళీగా ఉన్న సాధనాలు లేవనియు మా లండను టైమ్సుపత్రిక యొక్క ప్రత్యేకవిలేఖరి పంపిన వార్త నిన్న ప్రకటింపబడెను. ఈ వార్త మనకు సుఖవార్తగా నున్నది.

కిన్వావద్ద జపానుసేనల

1500 మంది జపానుసైనికులు మర

యూనాను సరిహద్దులవద్ద జపానుసేనలపై ద

చుంకింగు, మే 27:—

చైనాసేనలు ఇంకను కిన్వావద్ద పోరాడుచు కిన్వాను రక్షించుచునే యున్నది. జపానుసైనికులు ముందుకు పోవుచుండగా మార్గమధ్యమున నేలలో మాటుపెట్టబడిన మందుగనులు ప్రేలి, 1500 మంది జపానుసైనికులు మరణించిరి.

కిన్వాకు ఉత్తరమునను దక్షిణమునను తూర్పునను యుద్ధము జరుగుచున్నది. ఒకలక్ష జపానుసేన కిన్వావైపుకు వచ్చుచున్నది. కాని చైనాసేనలు నేడు జపానుసేనల ప్రయత్నమును విఫలమొనర్చెను. జపానుసేనలు తరంగమాలికలవలె వచ్చిపడుచున్నవి. అర్ధచంద్రాకారముగా 3 వైపుల నుండి కిన్వామీదకు జపానుసేనలు వచ్చుచున్నవి. కిన్వాకు 2 మైళ్లు మొదలు 7 మైళ్లవరకు గల దూరములో జపానుసేనలు కలవు.

బొంబాయి, మే 27:—

కిన్వాకు చెలుపలచేరిన జపానుసేనల పురోగమనము నిరోధింపబడినది. ఆదివారమునాడు జపాను విమానదళముతో సహా జపాను ఫిరంగులు కిన్వామీదకు తూర్పునుండియు, యీశాన్యమునుండియు, ఆగ్నేయమునుండియు ముట్టడించెను. జపాను సేనలను చైనావారు నిరోధించుటయేగాక, జపానుసేనలను నగరమునకు దక్షిణంగా 2 మైళ్ల దూరమువరకు తరిమివేయగల్గిరి.

యూనాను సరిహద్దువద్ద యుద్ధము

చుంకింగు, మే 27:—

యూనాను బర్మా సరిహద్దువద్ద నిన్న మంగళవారమునాడు అమెరికను బాంబు విమానములు దాడిచేసెనని అచట జపానువారి ఆక్రమణలో నున్న రెండు పట్టణములపై బాంబులు వేసెను. జపానువారు తమసైన్యములకు సామగ్రులను సప్లయి చేయుటకు ఏర్పాటు చేసికొన్న మకాముల మీద మరఫిరంగులను బారుచేసి అమెరికను విమానములు కాల్చెను.

కున్మింగు, మే 28:—

కున్మింగువద్ద నున్న అమెరికను వాలంటీరుదళముల మకాముమీద యీక్రిందివార్త ప్రకటింపబడెను.

బర్మారోడ్డుమీద యూనాను సరిహద్దుల వద్దనున్న వాంటింగువద్ద జపానువారు తమ మోటారు శకటశ్రేణిని అక్కడ ఎక్కువగా చేర్చిరి.

యూనాను సరిహద్దు యుద్ధము

బొంబాయి, మే 27:—

చుంకింగు రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను.

యూనాను పరగణాలలోని లంగులింగు అను పట్టణమును, ఆగ్నేయంగాను ఉన్న ఒక చేరిని, సాల్వీను నదిమీదనుటింగు నంతెనకు పడమరగా నేనయొకటి చైనావారిచే ముట్టి యూనాను పరగణాలో ఆక్రమించారు చైనా సైనికులు చాటు పోరాటము జరుపుచున్నారు.

చైనాలోని షాన్సీ పరగణాల భాగంలో టింగు-వాహు ప్రాంతాలైనా పటాలముల స్థావరములపై పటాలమొకటి సోమవారమునాడు దాడిచేసెను. కాని, జపానుదళము వెనుకకు తరిమివేయబడెను.

జపాను విమానములు చైనాలోని-కిన్సీ పరగణామీదను ఘూకేను పరగణామీదను సోమవారం ఉదయం దాడిచేసి గస్తీ తిరిగినవెను. ఘూకేను పరగణాలోని ఘూనో నగరంమీద రెండుసార్లు బాంబులు వేయబడెను.

జపానుకు చైనా పక్కలో బల్లెమువంటిది

లండను, మే 27:—

ఇంగ్లాండులోనున్న చైనారాయబారియగు డా॥ వెల్లింగుటనుకూగారు ఆక్సఫర్డు విశ్వవిద్యాలయములోని చైనాసమాజమువారి సమావేశమునందు నేడు ఉపన్యసించుచు నిట్లు చెప్పిరి.

జపానుకు చైనాకాలిలో ముల్లువంటిది కాదు. పక్కలో బల్లెమువంటిది తూర్పు ఆసియా ఖండములో జపానువారు తమ సామ్రాజ్యమును విస్తరింప చేయవలెనని యత్నించుచున్నారు. కాని వారి కోరిక ఫలించకుండా చైనావారు ఆటంకపరచగలరు. చైనామీద జపాను వారిప్పుడు తమ బలమునంతను కేంద్రీకరించుటకు యత్నించుచున్నారు.

మిత్రరాజ్యాలవారు తమబలము పూర్తిగ సమకూర్చుకొని జపానుపై దెబ్బకొట్టుటకు పూర్వమే చైనాను లొంగదీయవలెనని జపాను యత్నించుచున్నది.

చైనాకు యిప్పుడు వెంటనే కావలసినది బాంబువిమానములు, పోరాట విమానములు, రవాణా విమానములు ఇవి ఎంత ఎక్కువగా సప్లయి చేయబడితే అంతమంచిది.

యుగోస్లేవియనుల తిరుగుబాటు

ఇటాలియను సైనికులమరణము

రోం, మే 27:—

యుగోస్లేవియాలో భాగముగా నుండిన క్రోషియాకును ఇటలీలో ఒక రాష్ట్రమగు జారాకును మధ్యనున్న సరిహద్దుదగ్గర యుగోస్లేవియనులు ఇటాలియను సైనికులపై తిరుగబడి చాలామందిని చంపివేసిరి.

ఆల్బేనియాలో అశాంతి

ప్రభుత్వాధిపతిని హత్యచేయ యత్నము

మాస్కో, మే 27:—

"ఆల్బేనియాలో ఇటాలియనుల చేతి యంత్రమువలె మెలగుచున్న ప్రస్తుత ఆల్బేనియను ప్రభుత్వాధిపతియగు ముస్తఫాఫూనాగారిని చంపుటకు ముఖ్యపట్టణమగు టిరానాలో ప్రయత్నముజరిగెను. అందువల్ల టిరానాలో నిరంకుశమైన ఉత్తరువులను ఇటాలియనులు అమలుజరుపుచున్నారు." అని రష్యను రేడియో తెలిపెను. రాత్రిపూట ఎవ్వరును గడపదాటి బయటికి రాగూడదు. 5 గురు కన్న ఎక్కువమంది ఒకచోట సుమిగూడరాదు.

ఇటాలియనులు జయించిన తమ దేశమును ఇటాలియను పట్టునుండి విడిపించుటకు ఆల్బేనియా దేశభక్తులదృఢనిశ్చయము, కఠినశాసనములవల్ల హెచ్చుచున్నదిగాని తగ్గుట లేదు.

చైనాకు ఆరువుకవులు సాహాయ్యం

వాషింగ్టన్, మే 27:—

బ్రిటనుతో చేసుకొన్న అరువుకవులు ఒడంబడికవంటి సూచనలనే చైనాకుకూడా అమెరికా యిప్పుడు అందజేసియున్నది.

రైలు ప్రమాదం తప్పుట

లండన్, మే 28:—

ప్రిటోరియాకు సుమారు 70 మైళ్లదూరమున ప్రిటోరియాలో రెంకోమార్క్విస్ అనే స్థలాలమధ్య రయిల్వేలైను అడ్డపురోకులను ఎవరో తొలగించి యుండిన విషయం బుధవారంనాడు ముందుగా కనుగొన్నందున గొప్ప రైలుప్రమాదము తప్పింపబడెను.

గర్భ బహిష్టు

నివారణము, దంపతి-సుఖ, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాస్త్రముగా అమ్మబడు రు. 4-4-0. తౌత్పాలికముగా 6 మాసములకు రు. 1-4-0. స్త్రీసమము, మలబద్ధయిన ప్రసవము. 24 గంటలలో త్రాగి స్త్రీసమము. వెల రు. 2-5-0. శాంతిత్రాగుకూడ తిరిగిన బదులు. రిజిష్టర్డు మార్కు కరపత్రమును పూడుకు బాబులు యిండ్లమధ్య వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri). Branch:70, CORNWALLIS ST., Calcutta.

రూ 60,000 ల విలువగల ఆభరణములు యిచ్చివేయబడును

మా మినర్వాగోల్డు వ్యాప్తికై 6 తులముల మినర్వాగోల్డు 1 జత చెవిపోగులు, 1 జత ఫ్యాన్సీగాజులు, 2 ఉంగరములుగల ఒక జాపింపెట్టు యీ తగ్గింపుకు తీసివేయక మునుపే వ్రాసుకొనినవారికి యిచ్చివేయుటకు నిశ్చయించుకొంటిమి. ఈ బంగారము గీటురాతిపై అసలు బంగారమువలె నుండును. బొమ్మల కొటేషనులు, పూర్తి వివరములు ఉచితము. 9 (2-94)

మినర్వా గోల్డు కార్పొరేషన్ (ఏ.పి.యం.) పో. బా. 40 అమృతసరము.

MINERVA GOLD CORPORATION, (A.P.M.) POST BOX 40, AMRITSAR.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.